జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 30 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 273 | పేజీలు : 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది

## బీజేపీ వస్తుంది

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయం
- ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలి
- ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారు

2

## క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

- రూ.16,300 కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్
- ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యం

2



# కుంభమేళాలో విషాదం

- కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి
- జ్యుడీషియల్ ఎంక్వైరీకి అదేశించిన సీఎం యోగి
- 60 మందికి తీవ్రగాయాలు : యూపీ ప్రభుత్వ ప్రకటన
- మహా కుంభమేళాలో విషాద ఘటన
- తొక్కిసలాటలో ప్రాణనష్టం
- ప్రెస్ మీట్ లో వివరాలు తెలిపిన డీఐజీ

2



# ఇసుక మాఫియాకు చెక్!



- ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా, గనుల శాఖపై సీఎం రేవంత్ సమీక్ష
- ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, ఖనిజ విధానంపై అధ్యయనం కోసం నలుగురితో కమిటీ
- మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్ర నివేదిక
- రాష్ట్రంలో ప్రతీ ఏటా నిర్మాణాలు పెరుగుతున్నప్పటికీ ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆశించినంత ఆదాయం రావడం లేదు
- ప్రజలకు తక్కువ ధరకే ఇసుక దక్కేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా మార్గాలు చూడాలి

ప్రజాజ్యోతి, హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఎలా సరఫరా చేయాలనే అంశంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక సీఎస్ రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్‌తో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యయనం చేసి వారం రోజుల్లో విధివిధానాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా, గనుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతీ ఏటా నిర్మాణాలు పెరుగుతున్నప్పటికీ - మిగతా2లో



పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

## ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల
- తెలంగాణలో 2 ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు

ప్రజాజ్యోతి, హైదరాబాద్

శాసనసమండలి ద్వైవార్షిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రం లోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ పట్టభద్రుల - మిగతా2లో

## త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

- క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
- ఫిబ్రవరి 2 నాటికి రిపోర్టును సమర్పించనున్నట్లు తెలిపిన డెడికేటెడ్ కమిషన్ అధికారులు
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసిన కమిషన్...
- నివేదిక అందిన తర్వాత జరగనున్న స్థానిక ఎన్నికలు
- రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే

2లో



## మీకు రిజర్వేషన్ కావాలంటే ఆ సర్టిఫికెట్ సమర్పించాల్సిందే

- హాస్టల్ సంక్షేమ అధికారి పోస్టుకు దరఖాస్తు చేసిన తిరుపతి అనే వ్యక్తి
- 2021-22 నాటి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌ను సమర్పించలేకపోయిన అభ్యర్థి
- రిజర్వేషన్ పొందాలంటే నాటి సర్టిఫికెట్‌నే సమర్పించాలని హైకోర్టు ఆదేశం

2

## రైతు భరోసా అర్హులందరికీ అందించకపోవడం దారుణం

కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజాజ్యోతి, హైదరాబాద్

రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు."40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు - మిగతా2లో




# ఇసుక మాఫియాకు చెక్!

-మొదటిపేజీ తరువాయి

ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆశించినంత ఆదాయం రావడం లేదని రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు ప్రజలు మాత్రం ఎక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేయాల్సి వస్తోందని వివరించారు. ప్రజలకు తక్కువ ధరకే ఇసుక దక్కేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా మార్గాలు చూడాలని అధికారులకు సీఎం సూచించారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్ర నివేదిక : మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు ఎందుకు వసూలు కావడం లేదని అధికారులను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్ర అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని ఆయన ఆదేశించారు. సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, సీఎంఓ ఉన్నతాధికారులు వి.శేషాద్రి, మాణిక్ రాజ్ పాల్గొన్నారు.

మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు మరో కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు రిపబ్లిక్ దినోత్సవం రోజైన జనవరి 26న సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లాలో ప్రారంభించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే హామీలను నెరవేర్చినట్లుగా రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# త్వరలోనే పంచాయతీ ఎన్నికలు

సమగ్ర కుల గణన సర్వే విశ్లేషణ కొలిక్కి వచ్చింది. ఫిబ్రవరి 2 నాటికి నివేదిక సమర్పించనున్నట్లు డెడికేటెడ్ కమిషన్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ముసాయిదా నివేదిక రెండు రోజుల్లో ఇవ్వనున్నట్లు వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లెక్కన పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి నెలలో జరిగే అవకాశాలున్నాయి. ఈరోజు సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడికేటెడ్ కమిషన్ నివేదిక అందిన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

**కుల గణన నివేదిక ఆధారంగానే**

డెడికేటెడ్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 16 లక్షల 14 వేల 349 నివాసాల్లో కుల గణన సర్వే చేశారు. నవంబరు 9 నుంచి సుమారు 87వేల మంది 76 ప్రశ్నలతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల గణన సర్వేను నిర్వహించారు.

**బీసీ రిజర్వేషన్లు ఖరారు! :** రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలను విశ్లేషించిన డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసింది. రాష్ట్రంలో బీసీలు సుమారు 55 శాతం ఉన్నట్లుగా సర్వేలో తేలినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలపై ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో అధికారులు వివరాలు తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి అన్నారు.

**కులగణనపై జాతీయ స్థాయిలో ప్రశంసలు**

సామాజిక సాధికారతతో పాటు ఈ సర్వే భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. సర్వే విజయవంతంగా నిర్వహించారని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులసర్వేపై జాతీయ స్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఇచ్చిన మాట ప్రకారమే :** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి తమ చిత్తశుద్ధిని చాటుకుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్?లో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే : రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 16 లక్షల నివాసాల్లో సర్వే చేశారు. కుటుంబ సభ్యుల వారీగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, భూములు, ఇళ్లు, ఇతర స్థిర, చరాస్తులు, పొందిన రిజర్వేషన్ ప్రయోజనాలు సంక్షేమ పథకాల లబ్ది, తీసుకున్న రుణాలు తదితర వివరాలు సేకరించారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈ గణాంకాలను వినియోగించుకోనుంది.

## రైతు భరోసా అర్హులందరికీ అందించకపోవడం దారుణం

-మొదటిపేజీ తరువాయి

అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి" అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# కుంభమేళాలో విషాదం



ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో విషాద ఘటన చోటుచేసుకోవడం తెలిసిందే. గత అర్ధరాత్రి తర్వాత జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మౌని అమావాస్య కావడంతో త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించేందుకు భక్తులు పోటెత్తారు. బారికేడ్లు విరిగిపోవడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి ప్రాణనష్టం జరిగింది. అయితే, దీనికి సంబంధించి ఇప్పటివరకు మృతుల సంఖ్యపై స్పష్టత లేదు.

ఈ నేపథ్యంలో, మహాకుంభ్ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్న డీఐజీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కుంభమేళా తొక్కిసలాట ఘటనలో 30 మంది మృతి చెందారని వెల్లడించారు. 60 మంది గాయపడ్డారని తెలిపారు. మృతుల్లో 25 మందిని గుర్తించామని, మరో ఐదుగురి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. కుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి చెందారని, మరో 60 మంది గాయపడ్డారని మహాకుంభ్ డీఐజీ వైభవ్?కృష్ణ తెలిపారు. 'మౌని అమావాస్య సందర్భంగా బ్రహ్మ ముహూర్తంలో అమృతస్నానం ఆచరించే ఉద్దేశంతో ప్రజలు భారీగా గుమిగూడారు. రద్దీ కారణంగా బారికేడ్లు విరిగిపోయాయి. దీనితో అర్ధరాత్రి 1-2 గంట్ల మధ్య ఈ తొక్కిసలాట జరిగింది. సుమారు 90మంది క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా ఆస్పత్రులకు తరలించగా, దురదృష్టవశాత్తు 30 మంది భక్తులు మరణించారు. మరో 60 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు మృతుల్లో 25 మందిని గుర్తించాం' అని మహాకుంభ్? డీఐజీ పేర్కొన్నారు. అదనపు వివరాల కోసం హెల్ప్?లైన్? 1920ను సంప్రదించవచ్చని సూచించారు. కాగా తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో ఇవాళ కుంభమేళాకు వీఐపీలను ఎవరినీ అనుమతించలేదని ఆయన తెలిపారు.

తొక్కిసలాట నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలను కొంతసేపు నిలిపివేశారు. తొక్కిసలాట ఘటనతో వెంటనే స్పందించిన సహాయక సిబ్బంది గాయపడ్డవారిని అంబులెన్సుల్లో కుంభమేళా పరిసరాల్లో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి తరలించారు. బాధితుల కుటుంబ సభ్యులు కూడా చేరుకోవటం వల్ల ఆసుపత్రి రద్దీగా మారింది. మహా కుంభమేళాలో భక్తులకు అవసరమైన సహాయం అందించేందుకు యూపీ సర్కారు హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది. మృతులు కర్ణాటక, గుజరాత్, అసోం సహా పలు రాష్ట్రాలకు చెందినవారని పోలీసులు వెల్లడించారు.

**న్యాయ విచారణకు ఆదేశం**

మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిపించనున్నట్లు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగానికి ఓ పాఠం లాంటిందన్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై నివేదిక సమర్పించాలని కుంభమేళా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ ఘటన తన హృదయాన్ని ద్రవింపజేసిందంటూ సీఎం యోగి భావోద్వేగానికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

"ఈ ఘటన హృదయ విదారకంగా ఉంది. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. ఈ ఘటనపై జ్యుడీషియల్ కమిషన్? ఏర్పాటు చేశాం. గత రాత్రి నుంచి అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. కుంభమేళా అథారిటీ, పోలీస్?, పరిపాలనా యంత్రాంగం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు - తాము చేయగలిగేవన్నీ చేస్తున్నాయి."

- యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి

**మోదీ ప్రగాఢ సానుభూతి**

మహాకుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము తీవ్ర విచారం వ్యక్తంచేశారు. గాయపడివారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో మాట్లాడి ఎప్పటికప్పుడు సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. మౌనీఅమావాస్య సందర్భంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చినట్లు చెప్పారు. తొక్కిసలాట కారణంగా కొంతసేపు స్నానాలు నిలిపివేసినట్లు చెప్పిన ప్రధాని మోదీ ఆ తర్వాత పుణ్యస్నానాలు తిరిగి ప్రారంభమైనట్లు తెలిపారు. మౌనీ అమావాస్య సందర్భంగా అమృతస్నానాల కోసం 12 కి.మీ.పరిధిలో యూపీ సర్కారు అనేక ఘాట్లను ఏర్పాటు చేసింది. ఐతే ఎక్కువ మంది భక్తులు సంగం ఘాట్‌కు చేరుకోవటంతోనే తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తోంది.

## పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నిక జరగనుంది. వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ మూడు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న జీవన్ రెడ్డి, రఘోత్తంరెడ్డి, నర్సిరెడ్డి పదవీకాలం మార్చ్ 29వ తేదీతో ముగియనుంది. ఈ మూడు స్థానాలకు కొత్త వారిని ఎన్నుకునేందుకు వీలుగా ఫిబ్రవరి మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది.

పదో తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంటుంది. ఫిబ్రవరి 11వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ వరకు గడువు ఉంటుంది. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చ్ మూడో తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎన్నిక ప్రక్రియను మార్చి 8వ తేదీ వరకు పూర్తి చేయాలని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆయా జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. రాష్ట్రంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ మినహా మిగిలిన ఏడు జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది.

**ముఖ్యమైన వివరాలు ఇవే :**

ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల : ఫిబ్రవరి 3న

నామినేషన్ల పరిశీలన : ఫిబ్రవరి 11న

నామినేషన్ల ఉపసంహరణకు : ఫిబ్రవరి 13 వరకు గడువు

పోలింగ్ : ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4

ఓట్ల లెక్కింపు : మార్చి 3న

## మీకు రిజర్వేషన్ కావాలంటే ఆ సర్టిఫికెట్ సమర్పించాల్సిందే

గిరిజన సంక్షేమ శాఖలోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ నిమిత్తం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ తేదీ నాటి ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిందేనని ఓ అప్పీలు సందర్భంగా హైకోర్టు తేల్చి చెప్పింది. దానికి విరుద్ధంగా తరువాతి సంవత్సరాల ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రాలను అనుమతించే ప్రక్రియను ఆదేశించలేమని పేర్కొంది. గిరిజన సంక్షేమ శాఖలోని పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ 2022లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో తాత్కాలిక జాబితాను 2024లో విడుదల చేసి సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పొందాలంటే 2021-22 నాటి ధ్రువీకరణ పత్రాన్నే సమర్పించాలని కోరింది.

**నిరాకరించిన టీజీపీఎస్సీ**

హాస్టల్ సంక్షేమ అధికారి గ్రేడ్-2 పోస్టుకు దరఖాస్తు చేసిన సిద్ధిపేటకు చెందిన కె. తిరుపతి అనే వ్యక్తి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించగా టీజీపీఎస్సీ నిరాకరించింది. దీంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సింగిల్ జడ్జి కూడా తిరస్కరించారు. వెంటనే తిరుపతి హైకోర్టులో అప్పీలును దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

**ప్రస్తుత సంవత్సరాలవే చెల్లుబాటు**

ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను ప్రస్తుత సంవత్సరాలకే జారీ చేయాలని, గతేడాదికి సంబంధించిన దానికి విడుదల చేయరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిటిషనర్ తిరుపతి 2021-22 సర్టిఫికెట్‌ను సమర్పించలేకపోతున్నట్లు చెప్పారు. అయితే టీజీపీఎస్సీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లకు దరఖాస్తు చేసుకున్నవారందరూ 2021-22 నాటి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను సమర్పించారని, అందువల్ల అధికారులు ధృవీకరణ పత్రాలను జారీ చేయలేదనే కారణం సరికాదన్నారు.

**అప్పీలును కొట్టివేసిన హైకోర్టు**

నోటిఫికేషన్‌లోనే 2021-22 ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించాలని, దరఖాస్తు చివరి తేదీ నాటి ఏడాదికి సంబంధించిన ఈడబ్ల్యూఎస్ ధ్రువీకరణ పత్రాన్నే సమర్పించాలని స్పష్టంగా పేర్కొన్నట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ 2023 జనవరి 27 కావడంతో పిటిషనర్ 2021-22 ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉందన్నారు. అందువల్ల పిటిషనర్‌కు ఎలాంటి మినహాయింపును ఇవ్వలేమని, దీనికి సంబంధించి సుప్రీం కోర్టు తీర్పులను న్యాయవాది కోర్టుకు గుర్తు చేశారు. దీంతో హైకోర్టు అప్పీలును కొట్టివేస్తూ నోటిఫికేషన్ ప్రకారం 2021-22 సంవత్సరానికి సంబంధించిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందేనని స్పష్టం చేసింది.

# 'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'



**న్యూఢిల్లీ:** 'యమునా జలాల యుద్ధం' ముదురుతోంది. ఢిల్లీకి సరఫరా చేసే నీటిలో బీజేపీ "విషం" కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని చూస్తోందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోదీ మండిపడ్డారు. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి తాగే నీటిలో విషం కలపగలదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘోండా శాసనసభ నియోజకవర్గంలో జరిగిన సభలో ప్రధాని బుధవారంనాడు మాట్లాడుతూ, యమునా జలాల ప్రక్షాళనలో ఆప్ విఫలమైనందునే హేయమైన ఆరోపణలు చేస్తోందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బుధవారం ఘోండా నియోజకవర్గంలో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చెప్పారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఆప్ సర్కారు పోయి, బీజేపీ సర్కారు వస్తుందని జోస్యం చెప్పారు. ఈ మాట తాను మాత్రమే చెప్పడం లేదని యావత్ ఢిల్లీ ప్రజలంతా అదే అంటున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలని, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఆప్ అబద్ధపు హామీలను ఇప్పుడు ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారంతా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈ సభకు హాజరైన జన సంఖ్యే చెబుతోందని అన్నారు. ఢిల్లీ బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రధాని మెచ్చుకున్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని అన్నారు.

**నేను తాగుతున్న నీళ్లు కూడా అవే... ఆప్‌పై మోదీ నిప్పులు**

"యమున పేరుతో ఓట్లడిగారు. ఇప్పుడు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. ఢిల్లీని నీళ్లు అడుక్కునేలా చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పాపాలకు పాల్పడుతున్నారు. చరిత్ర ఎన్నటికీ వాళ్లను క్షమించదు. ఢిల్లీ ఎప్పటికీ క్షమించదు. బీజేపీ మాత్రం ప్రజలకు స్వచ్ఛమైన జలాలను అందిస్తుంది" అని మోదీ అన్నారు. ఆప్ ప్రభుత్వం చేసిన నిందారోపణలను హర్యానా ప్రభుత్వం మరిచిపోదని ప్రధాని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఆప్ నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతోందని ఆక్షేపించారు. హర్యానా ప్రజలు ఢిల్లీలో నివసించడం లేదా? అప్పుడు ఢిల్లీ జలాలను ఎలా విషమయం చేస్తుంది? ప్రధాని కూడా ఈ జలాలే తాగుతున్నారు.. అని మోదీ పేర్కొన్నారు.

21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని.. అయినా ఢిల్లీ ప్రజల బతుకుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ప్రధాని మోదీ విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, పేలవమైన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్యం, మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీ ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాగా దాదాపు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బీజేపీ.. ఈసారి కచ్చితంగా అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉన్నది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారం తమదేనని ఆప్ కూడా ధీమాతో ఉంది.

## క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి

**న్యూఢిల్లీ:** క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణంగా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సహిస్తుందని మంత్రి చెప్పారు.

# నేత్రదాత కీ.శే. డోలి కృష్ణవేణి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం.

### జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదానం

**బెల్లంపల్లి, జనవరి 26(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 311 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ నేత్రదానం చాలా గొప్పదని మనిషి మరణానంతరం కాల్చి బూడిద చేసి వృధా చేయకుండా నేత్రదానం ద్వారా మనిషి మరణించిన ఇద్దరి అందులకు చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపి వారి ద్వారా మరణించిన తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం



కొరకు అందరూ ముందుకు రావాలని నేత్రదాత కీ.శే. డోలి కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులని ఆదర్శంగా తీసుకుని మరింత మంది నేత్రదానం కి ముందుకు రావాలని కోరారు. ఈ రోజు 311 వ సారి దాత నేత్రదాత కీ.శే. డోలి కృష్ణవేణి జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, ఎగ్గలవు గురుస్వామి, మేరుగు దేవయ్య, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా జ్యువెలరీ దోపిడి




### ఆసిఫాబాద్ లో జోరందుకున్న జువెలరీ దోపిడి

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 29 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని జ్యువెలరీ షాపుల దోపిడీకి గురవుతున్న స్థానికులు ఆసిఫాబాద్ పట్టణంలో వ్యాపార నియమ నిబంధనాలకు విరుద్ధంగా అక్రమ అనుమతులతో ప్రజలను నిలువునా దోచేసుకుంటున్న జువెలరీ షాపులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఇష్టమొచ్చినట్లు వే వరిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించని వైన్యం ఆసిఫాబాద్ పట్టణము గల జువెలరీ షాపులపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి వ్యాపార నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది వ్యాపార నియమ నిబంధనలు పాటించని జువెలరీ షాపులపై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరిన స్థానికులు

# మహిళ రక్షణ...మా ప్రధాన లక్ష్యం.

### మంచిర్యాల డీసీపీ ఐపిఎస్ ఏ. భాస్కర్

**బెల్లంపల్లి, జనవరి 29(ప్రజాజ్యోతి) :** రామగు ండం కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం యం.శ్రీనివాస్ ఐ.పి.యస్., ఆదేశాలను అనుసరించి డీసీపీ ఎగ్గడి భాస్కర్.మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్లు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ బాలికల, మహిళా వసతి గృహాల కు సంబంధించిన బాధ్యులను మరియు వార్డెన్ లను సమావేశపరచడం జరిగినది. ఇట్టి సమావేశములో హాస్టల్ లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి, సి.సి.టి.వి., కెమెరా ల ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు గురించి వివరంగా చర్చించి తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగినది. మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్ళు, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలికల మరియు మహిళల హాస్టల్ వార్డెన్ లకు డీసీపీ సూచనలు ఇస్తూ, హాస్టల్ యాజమాన్యం తమ హాస్టల్ లో తప్పనిసరిగా సి.సి.టి.వి.కెమెరాలు 30 రోజుల నిలివిడి సామర్థ్యం కలిగినవి,





రిసెప్షన్, కారిడార్, నలువైపులా పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించు కోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పూర్తి సమాచారం కలిగి ఉండాలని తెలియపరచడం జరిగినది. అదే విధంగా బాలికలయొక్క ప్రవర్తన, వారి కదలికలు గమనిస్తూ వారితో ప్రేమగా మనసువిప్పి మాట్లాడి వారి మానసిక ప్రవర్తనను గమనించి వారికి ఏవైనా ఇబ్బంధులు ఎదురైనచో తల్లి తండ్రి దృష్టికి తీసుకువెళ్లడం లేదా ఏదైనా ఇబ్బందికరమైన, ప్రమాదకరమైన పరిస్థితి ఉంటే, హాస్టల్స్, వసతి గృహాల ప్రాంతం లో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులకీ గురిచేస్తున్నారనే సమాచారం ఉన్నా వెంటనే పోలీస్ వారి దృష్టి కి తెచ్చినచో తగు చర్యలు చేపట్టగలమని ఎల్లప్పుడూ పోలీస్ అందుబాటులో ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశం లో డీసీపీ ఎగ్గడి భాస్కర్, వారితో పాటు ఏసిపి ప్రకాష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రమోద్ రావు, షి టీం ఇంచార్జ్ హైమ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



**జన్నారం జనార్ 29( ప్రజా జ్యోతి న్యూస్ ):** జన్నారం మండలంలోని అక్కపెల్లి గూడెంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ తనిఖీ చేశారు. బుధవారం ఉదయం ఆయన పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ మేళాకు కృషి చేయండి



**బెల్లంపల్లి, జనవరి 29(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ ఐబీ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు రంగ సాగర్ ప్రధాన కార్యదర్శి ఫెరోజ్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంపెల్లి శంకర్ ని కలిసి నియోజకవర్గం లొ నిరుద్యోగ సమస్య ఎక్కువ వుంది కాబట్టి మీ ఆధ్వర్యంలో కాలేజీ లొ ఉద్యోగ మెలను జరిపించడానికి మీ వంతు కృషి చేయండి దానికి మేము కుడా సహకరిస్తాము అని వారి తో చెప్పడం జరిగింది.

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్



### బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి సమావేశం నిర్వహించారు

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి, జనవరి 29:** ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా1000 గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా చర్చించుకుంటూ బజార్హత్నూర్ మండల ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని హైదరాబాదులో తలపెట్టిన 1000 గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు %ు% మండల ఇంచార్జ్ గొటముకలే మధుకర్, మండల కోఆర్డినేట్ ఇన్చార్జి గోధుమల అనిల్, నగేష్, నాందేవ్ , తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను కలిసిన ఉమర్డ గ్రామస్తులు



### గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయిస్తా

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జనవరి 29:** బజార్ హత్నూర్ మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన ఉమర్డ గ్రామస్తులు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను నెరడిగొండ మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా మార్చాలని అలాగే గ్రామంలో 3 పేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. మా గిరిజన గ్రామాల్లో ఎలాంటి ఆపదలు వచ్చినా , ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేని పరిస్థితి కావున మాకు అన్ని వస్తువులు కల్పించాలని కోరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తప్పకుండా నూతన గ్రామ పంచాయతీ కొరకు ప్రభుత్వానికి కొరతామన్నారు. అలాగే గ్రామానికి గత ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేసిందని రానున్న రోజుల్లో రోడ్డు పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తాత్కాలిక మొరం కొరకు సొంత డబ్బులు ఇస్తానని మీరు మొరం వేయించుకుని తాత్కాలిక రోడ్డు సౌకర్యం కల్పించుకోవాలి అని అన్నారు.

# ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి.










### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అర్బన్ జనవరి 29 ( ప్రజాజ్యోతి ) :** ప్రజలం దరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రవాణా శాఖ అధికారులు కలెక్టర్ కు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టడం ద్వారా 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు కి కచ్చితంగా వాహన బీమా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే, బాధిత కుటుంబాలకు బీమాతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వాహనదారులందరికీ బీమా, లైసెన్స్ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 'గిఫ్ట్ ఎ హెల్మెట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్ లను బహుమతిగా ఇవ్వాలి అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్ లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రారెడ్డి లు, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి, ఆటో యునియన్ అధ్యక్షులు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ యూనియన్ సర్వసభ్య సమావేశం



**బెల్లంపల్లి, జనవరి 29(ప్రజా జ్యోతి):** బెల్లంపల్లి హెూటళ్లు ( టీ, టిఫిన్స్, మిర్చి బండ్లు మరియు మీల్స్, బిర్యానీ ) అన్ని బంధు చేయుటకు బెల్లంపల్లి హెూటల్ యూనియన్ అధ్యక్షులు రేగుంట రాజ లింగు శుక్రవారం రోజున యూనియన్ కార్యవర్గం పిలిపునిచ్చారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా హెూటల్ యూనియన్ అధ్యక్షులు గీతా భవన్ హెూటల్స్ ఓనర్ చంద్రశేఖర్ పల్గొంటారు.ముఖ్య కారణం బెల్లంపల్లి లోని హెూటళ్లు అన్ని యూనియన్ సభ్యుల సమక్షంలో హెూటల్ యూనియన్ సభ్యులకు ఉన్న సమస్యలపై చర్చ మరియు నిత్యవసర వస్తువులు ఖర్చులు పెరిగిన దృశ్య హెూటల్ యూనియన్ నిర్ణయించిన రేట్లను అమలుపరచడాని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి బందుకు పిలుపునివ్వడం జరిగింది.

# జైనూర్ లో నేడు మేఘ వైద్య శిబిరం

**జైనూర్ జనవరి 29 (ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ప్రతిమ ఫౌండేషన్ మరియు ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ, నగునూరు, కరీంనగర్ వారి సహకరంతో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాత్ రావ్ తెలిపారు. బుధవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రతిమ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఫౌండేషన్ ఆర్గనైజర్ ఎం. సత్యవర్ధన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి దత్తరాం తో కలిసి మాట్లాడారుఈ వైద్య శిబిరం నందు బిపి, షుగర్, థైరాయిడ్ సమస్యలు, రోమ్ము గడ్డలు,కీళ్ల నొప్పుల సమస్యలు,కడుపు ఉబ్బరం, జ్వరం , సాధారణ జబ్బులు, కంటి సమస్యలు , స్త్రీ లకు సంబందించిన వ్యాధులకు ఉచితముగా వైద్య సేవలు అందించడంతొ పాటు తదుపరి వైద్య పరీక్షలు అవసరం అయిన వారికి కరీంనగర్ నగునూర్ ప్రతిమా



హాస్పటిల్ కి రీఫర్ చేస్తామని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెస్రం అంబాజి, మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కో-అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, వైద్యుడు అశోక్, ఏపీఎం నగేష్, ఐకెపి సిసిలు దత్త్రి, గున్వంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక గంగారాం తదితరులు ఉన్నారు

# ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా అవార్డు అందుకున్న దుర్గం రవీందర్ కు ఘనంగా సన్మానం



**బెజ్జూర్ జనవరి 29(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోనిఎంపిడిఓ కార్యక్రమంలో బుదవారం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవంరోజున ఆసిఫాబాద్ జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా అవార్డు దుర్గం రవీందర్ వచ్చినందుకు శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీడీవో సార్ గారు మరియు పంచాయతీ సెక్రటరీలు మరియు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన తాసిల్దార్ కు స్వాగతం తెలియజేసిన వాకిటి భీమశంకర్



**(ప్రజా జ్యోతి) జనవరి/29/2025:** క్రిష్ణ మండల నూతన( mro)మండల రెవిన్యూ అధికారిగా బాధ్యతలు తీసుకున్న బి వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుధవారం తాసిల్దారును కలిసి శాల్వాతో సన్మానించిన, వాకిటి బీమాశంకర్, బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కాంగ్రెస్ నాయకుడు ఉజ్జలి కృష్ణ కార్డు మారెప్ప, అంజప్ప, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ద్వారా విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గలోని మాగనూర్,క్రిష్ణ మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2డి,3డి యానిమేషన్స్ తో క్యూఆర్ కోడ్ తో కలిగిన డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ను మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ పాఠశాలకు విచ్చేసిన మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోం దని తెలిపారు. దాంతోపాటు తన నియోజకవర్గంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాబోయే పరీక్షలకు విద్యార్థులు సులువైన డిజిటల్ పద్ధతిలో నాణ్యమైన విద్యను పొందాలన్న ఆలోచనతో తనవంతుగా డిజిటల్ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. డిజిటల్ స్టడీ మెటీరియల్ ద్వారా విద్యార్థులు నిబద్ధతతో చదువుకొని రాబోయే పరీక్షలలో విజయం సాధించింది నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి,జిల్లా విద్యాధికారి,స్థానిక ఎంఈఓలు, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గ మండలాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను సన్మానించిన బిజెపి నాయకులు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 29(ప్రజా జ్యోతి ):** హైదరాబాదు ఉప్పల్ లో జనవరి 26,27న జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి మండలం చిట్యాల విద్యార్థులు పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను చిట్యాల గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి.పెద్దిరాజు ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి గోజూరియో కరాటే & కిక్ బాక్సింగ్ అకాడమీకి చెందిన చిట్యాల విద్యార్థులు అండర్ 10,11&12 విభాగంలో పోతుల భవ్య శ్రీ, (బంగారు పతకం) బర్కం శ్రావ్య శ్రీ (కాంస్య పతకం),అండర్ 13,14& 15 విభాగంలో సింగారపు ఝాన్సీ( బంగారు పతకం ),పోతుల సిద్ధార్థ (కాంస్య పథకం )సాధించారు.ఫిబ్రవరి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి & జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి మరియు ఎదుగుదలకు కరాటే,కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ స్థాయి విద్యార్థులకై ప్రారంభించినఫిట్ ఇండియా,ఖేలో ఇండియా స్ఫూర్తితో గుజూరియో కరాటే & కిక్ బాక్సింగ్ అకాడమీ తరపున మాస్టర్ వరుణ్ చిట్యాల గ్రామం నుండి బాల బాలికలకు కిక్ బాక్సింగ్ నేర్పించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిపి వారి తల్లిదండ్రులు,గ్రామ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నాడని దీనిని ఇలాగే కొనసాగించి ఉన్నత విద్యతోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు తెచ్చుకునే విధంగా వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్,మాజీ మండల కోశాధికారి అమరావాది నరేందర్ శెట్టి,బూత్ కమిటీ అధ్యక్షులు క్యాదగిరి ప్రదీప్ కుమార్,శంభుల రమేష్, గుట్టగాడి ఆంజనేయులు, నరేష్ కుమార్,గుట్టకాడి రాజు, గుట్టకాడి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద గట్టి భద్రత ఉండాలి







**:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**

**గద్వాల జనవరి 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం)లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ బుధవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు.గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయేతర భూమిని ఆన్లైన్ చేసి అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** రైతు భరోసా సర్వే సందర్భంగా వనపర్తి జిల్లాలో గుర్తించిన వ్యవసాయేతర భూమిని ఆన్లైన్ లో నిక్షిప్తం చేసి ఫ్రీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసే ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా అందేవిధంగా చూడాలన్నారు. రైతు భూమిలోని కొంత భాగం వ్యవసాయం చేస్తూ మరికొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చిన వాటిని విడదీసి వ్యవసాయ యోగ్యం ఉన్న భూమికి రైతు భరోసా పడాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఎంత భూమి వ్యవసాయేతర భూమి ఉందో దానిని మాత్రమే ఆన్లైన్ లో ఫ్రీజ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు కూర్చొని సమన్వయంతో ఫ్రీజింగ్ ప్రక్రియ సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా



రేషన్ కార్డుల విషయంలో ఏదైతే కొత్త దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులైన జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ మదన్ మోహన్, అందరూ తహశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తను సన్మానించిన పురోహితులు



**అడ్డాకుల. జనవరి 29 (ప్రజా జ్యోతి)**సనాతన ధర్మాన్ని కాపాడుతూ, పురాతన దేవాలయాలకు ఉచిత పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త, నేను సైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, రెడ్డి ప్రవీణ్ కుమార్ ను పురోహితులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పురాతన దేవాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ నిరంతరం కొనసాగించాలని, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు కోరారు. భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో శ్రీ దత్త గురు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లానే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో సైతం తెలుగువారు నివాసముండే పురాతన దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజలు నిర్వహించేందుకు ఉచితంగా ధూప, దీప నైవేద్యాలని పంపిణీ చేయడం గొప్ప సంకల్పమని పురోహితులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కందనం, జమ్మి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సభ్యులు వీరన్న, సహదేవ్, ఆగిరి వెంకటేష్, యాదయ్య, కృష్ణారెడ్డి, అశోక్, పూజరి, పాల్గొన్నారు.

## కాట్రేవుపల్లి పాఠశాలకు స్టీల్ ప్లేట్లు వితరణ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన జి.విజయ్ రెడ్డి అనే వ్యక్తి తన తల్లిదండ్రులు కీర్తిశేషులు కాట్రేవుపల్లి కిష్టారెడ్డి మరియు సతీమణి కిష్టమ్మ గార్ల జ్ఞాపకార్థంగా పాఠశాలకు 200 స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మరియు పేద విద్యార్థుల అభ్యున్నతికై వారి కుటుంబం సభ్యులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు స్వర్గీయ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మహేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు శివ కుమార్, రమేష్ ,ప్రవర్ధన్ రెడ్డి, రాజేష్ ,పూజిత,శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆచరణాత్మక విధానంలో బోధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆచరణాత్మక విధానం ద్వారా బోధిస్తే సులువుగా పట్టు సాధిస్తారని, బాగా గుర్తు ఉండిపోతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసిన 116 సైన్స్ ఫెయిర్ కిట్లను ప్రభుత్వ పాఠశాలలకు కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు. ఇండియా లిట్రసి ప్రోగ్రాం ద్వార రూపొందించిన సైన్స్ ఫెయిర్ కిట్లను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు 83 ప్రభుత్వ పాఠశాలలకు 244 యూనిట్లు అందించి ఉండగా మిగిలిన పాఠశాలలకు రూ. 6.57 లక్షల వ్యయంతో కలెక్టర్ ప్రత్యేక నిధులతో కొనుగోలు చేసి పంపిణీ చేశారు. సైన్స్ ఫెయిర్ కోట్లను ఏవిధంగా ఉపయోగించుకోవాలో తెలిపేందుకు ఇండియా లిట్రసి ప్రోగ్రాం వారు సైన్స్ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రం, గణిత శాస్త్రం అంటే భయం ఉంటుందని, చాలా మంది విద్యార్థులు ఇవే సబ్జెక్టులో ఫెయిల్ అవుతుంటారని గుర్తు చేశారు. వైజ్ఞానిక శాస్త్రంలోని పాఠ్యాంశాలను ఆచరణాత్మక విధానంలో చూపిస్తూ బోధిస్తే సులువుగా అర్థం చేసుకోవడమే కాకుండా ఎప్పటికీ మరచిపోరని తెలిపారు. తద్వారా చక్కటి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. విద్యార్థులకు వచ్చే అనుమానాలు, తెలుసుకోవాలనే ఉత్సుకతను ఉపాధ్యాయులు నివృత్తి చేయాలి తప్ప వారిని అణిచివేయవద్దని సూచించారు. ప్రతి సైన్స్ ఉపాధ్యాయుడు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు ప్రయోగాత్మక విధానంలో బోధించడం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వనపర్తి జిల్లా నుండి పదుల సంఖ్యలో విద్యార్థులకు ప్రయోజనం చేకూరినా అది దేశానికి గొప్ప సంపద అవుతుందని చెప్పారు. వైజ్ఞానిక శాస్త్ర దృక్పథం పెంపొందిం చాలని రాజ్యాంగంలోని ప్రాదేశిక సూత్రాల్లోనే ఉందని గుర్తు చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఇటీవల కేజీబీవీ లో కోడింగ్ క్లాసెస్, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఐ. ఐ .టి కళాశాలకు తీసుకువెళ్ళి చూపించడం ఆయన ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో గత 35 సంవత్సరాలుగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసానీ యమని ఆర్డీఎస్ చిన్నమ్మ థామస్ ను కొనియాడారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ తీవ్రమైన కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పాఠశాలలకు అందజేస్తున్న ఈ సైన్స్ కిట్లను సక్రమంగా వినియోగించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. ప్రాక్టికల్ విధానంలో విద్యాబోధన అనేది మంచి ఫలితాలను అందిస్తుందని చెప్పారు. ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ.. జిల్లాలో 35 సంవత్సరాలుగా తమ ఎన్జీవో సేవలందిస్తుందని చెప్పారు. ఇండియా లిట్రసి ప్రోగ్రాం ద్వారా ఈ సైన్స్ కిట్లను జిల్లాకు పరిచయం చేశామని చెప్పారు.





భవిష్యత్తులోనూ జిల్లా అభివృద్ధికి తమ సహకారం ఉంటుందని చెప్పారు. ఆర్డిఎస్ తరపున ఇద్దరు అనాధ విద్యార్థినులకు లక్ష రూపాయల స్కాలర్షిప్ చెక్కును అందజేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నందుకు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ తరఫున జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సైన్స్ అధికారికి మెమెంటో లు అందజేశారు. ఇదే కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 స్వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో, కే.జి.బి.విలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ ప్రశంసా పత్రాలు, మెమోటోలను అందించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై నిర్వహించిన డ్రాయింగ్, క్విజ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైతం ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ సైన్స్ కిట్ల ద్వారా విద్యార్థులు చేసిన ప్రయోగాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. కానీ మా కాలనీలో రోడ్లు మాత్రం మారలేదు..



**పర్వతగిరి, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు పోయడానికి గత పాలకులు విస్మరించారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం గా చంద్రబాబు నాయుడు పనిచేసిన కాలంలో వేసిన రోడ్లే తప్ప నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సిసి రోడ్లను వేయించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వడ్లకొండ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి మంద కొమురుమల్లు ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి వల్లందాస్ ఉప్పలయ్య ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి కందిక చేరాలు ఇంటి వరకు, చెరువు రోడ్డు నుండి వల్లందాస్ ఉప్పలయ్య ఇంటి నుండి వల్లందాస్ ఏలియా ఇంటి వరకు గల ఎస్సీ కాలనీలలో సిసి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్లు వేయించాలని కోరుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ పొందినప్పటి నుండి ఎస్సీ సామాజిక ఎమ్మెల్యేలు అధికారం చేపడుతున్నారే తప్ప, ఎస్సీ కాలనీలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గత పాలకులకు సరి అయిన గుణపాఠం చెప్పామని, ఈ ప్రభుత్వం అయినా వెంటనే సి.సి రోడ్లు వేయించాలని, లేనిచో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు.



**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలో....బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆశిరెడ్డి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతోపంపిణి చేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాదె రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కం కుమార్,గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పెండ్లి జయపాల్ రెడ్డి, మల్ల రెడ్డి, మహబూబ్ పాషా, గూడ రాజి రెడ్డి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన వరంగల్ ఏఎంసీ నూతన చైర్మన్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 29, ప్రజా జ్యోతి.:** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ లు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు బుక్స్ మరియు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే చైర్మన్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## నాగూర్ల పరామర్శ..




**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి .:** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయ పాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం రోజు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమా లవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రైతు విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఆయనతో పాటు అరె సంక్షేమ సంఘం నాయకులు జెండా రాజేష్, మారుడోజు రాంబాబు, కౌడకాని నరసింగరావు, హింగే భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘం స్టేట్ ఎక్సక్యూటివ్ చైర్మన్- యాదగిరి



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్,బోర్డు అఫ్ డైరెక్టర్స్ ఆదేశాలమేరకు,వరంగల్ జిల్లా నర్సంపేట చెందిన,యాదగిరి తెలంగాణ స్టేట్ ఎక్సక్యూటివ్ చైర్మన్ గా నియమించడం జరిగింది.కావున కుటుంబ సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలిపినారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

### వద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య.

**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి. :** పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్కుడు వెంకటయ్య అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో మహబూబ్నగర్ గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట గారు, శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి నరుకుడు వెంక టయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు



మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే ఐన వోలు లోని రాయపర్తి మండలంలో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనదని మిగిలిన వర్ధన్నపేట మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలి



యజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పుల్లూరు దామోదర్, సభ్యులు , ఖాజా మియా, సభ్యులు , ఎద్దు శ్రీను, సభ్యులు ,నాను నాయక్, సభ్యులు , డాక్టర్ వి. శృతి, రాయపర్తి , , డాక్టర్ యం .రాజేందర్, వర్ధన్నపేట , ,డాక్టర్ జి.సుధారాణి , పేరికవేడు , గోపాలమిత్ర సిబ్బంది, మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ రామ సీడ్స్ మిరప రకాలతో రైతులకు కనక వర్షం.

### యశిక రకం విత్తనాలతో అధిక దిగుబడి.

### క్షేత్ర ప్రదర్శన నిర్వహించిన శ్రీ రామ సీడ్స్ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి.

**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి.:** పరకాల మండలం లోని వెల్లంపల్లి గ్రామంలో శ్రీ రామ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు తమ కంపెనీ యశిక హైబ్రిడ్ మిరప రకాన్ని సాగు చేసిన రైతు కొత్తపల్లి కిషన్ వ్యవసాయ క్షేత్రం లో రైతు పదర్శన నిర్వహించారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి రైతులతో మాట్లాడుతూ శ్రీ రామ రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడి పొంధవచ్చునని, కొత్తపల్లి కిషన్ శ్రీ రామ సీడ్స్ కంపెనీ యశిక మిరప రకం విత్తనాలను సాగు చేసారని తెలిపారు. శ్రీ రామ సీడ్స్ కంపెనీ ఎటువంటి వాతావరణ పరిస్థితుల నైనా తట్టుకుంటుందని. తెగుళ్ల బెడద ఉండదని, దీంతో రైతులకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు. పెట్టుబడి భారం తగ్గి అధిక దిగుబడి పొందవచ్చని, తక్కువ శ్రమతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడు తుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో శ్రీ రామ సీడ్స్ కంపెనీ రకం మిరపకాయలకు మంచి ధర పలుకుతున్నట్లు శ్రీ రామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి తెలిపారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో సుమారు 500 రైతులు పాల్గొన్నారు. ఈ




కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సెల్స్ ఆఫీసర్స్ చిరంజీవి, సంపత్, రామకృష్ణ, పవన్ రెడ్డి, మోహన్ జీ, డిస్ట్రిబ్యూటర్స్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఎనగందుల నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్. ఆర్ .ఆర్.

**రాయపర్తి, జనవరి 29, ప్రజాజ్యోతి.:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఆశ వర్కర్ గట్ల రేణుక తల్లి సంగ అనసూర్య ఇటీవల మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులుఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబనికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ న ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి,



బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య, పార్టీ ముఖ్య నాయకులు కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, గట్ల ప్రభాకర్, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఆర్ ఎస్ఐ లింగారావుకు పితృ వియోగం




### మృతిని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**మొగుళ్లపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగులపల్లి మండల కేంద్రంలోని ఆరేపల్లి లో ములుగు లో ఏ ఆర్ ఎస్ ఐ గా పనిచేస్తున్న మొగుళ్ళపల్లి వాస్తవ్యులు లాడే లింగారావు గారి తండ్రి రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందగా ఈ విషయం స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్ రావు బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రాజేశ్వర్ రావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి ఏ ఎస్ ఐ లింగారావు ను ఓదర్చారు. ఆయన వెంట జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిట్యాల మాజీ మార్కెట్ కమీటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్,జెండా రాజేష్, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ ధర్మారావు, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, గుడిమల్ల రమేష్,ఆరే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శ.



**పరకాల, జనవరి 29, ప్రజా జ్యోతి.**పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా బుధవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రిటైర్డ్(వి ఆర్ యస్) ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్. వారితోపాటు మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదికన 6 గ్యారంటీలు అమలు చేయాలి

### తూతూ మంత్రంగా నిర్వహించిన గ్రామసభలు

### కొత్తపల్లి రవి సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి

**కొత్తగూడ జనవరి29( ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కై లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరచిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.కొత్త గూడ మండల కేంద్రంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత, విశేషాలు అధికారాలు గలిగిన ప్రజల గ్రామ సభలను కాంగ్రెస్ పార్టీ చులకన చేసిందని ఆరోపించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం, ఇంటింటికి రేషన్ కార్డు, రైతు భరోసా, పెన్షన్స్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జరిపిన గ్రామసభలలో చోచోగా నిర్వహించి లబ్ధిదారులను ఎందుకు ఎంపిక చేయలేదని ఆయన ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారుల ఎంపికకు అవకాశం ఉన్న ఏకైక మార్గం గ్రామసభలేనని వాటిలో నిర్ణయం తీసుకోకుండా ఆ గ్రామసభలు ఎందుకు నిర్వహించినట్టని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు క్షణానికో తీరుగా మాట్లాడి వారి హుందాతనాన్ని కించపరచుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆరు గ్యా



రంటీలు అమలుకు పూనుకొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు రైతులకు హక్కు పత్రాలు ఉన్న అందరికీ రైతు భరోసాలు ఇవ్వకపోతే ఆందోళన తప్పదని అన్నారు. కొత్తగూడెం గంగారం మండలాల కార్యదర్శి పూనం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలతో ఆడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని జోష్యం చెప్పారు. ఇంకా సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గోధి సమ్మయ్య,ఈక బిక్షం మండల నాయకులు కురుసం రంగయ్య, కంగాల పాపయ్య కల్తీ ఎర్రక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎంజేపి విద్యార్థుల క్షేత్ర పర్యటన...

**భీమదేవరపల్లి జనవరి 29 ప్రజాజ్యోతి...**హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు తమ క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం ములకనూరు మహిళా స్వశక్తి పాల డైరీ, ముల్కనూరు రైతు సహకార గ్రామీణ బ్యాంకు, జిన్నింగ్ మిల్లు వాటిలో పత్తి బెళ్ళు ఏర్పడటం, కొత్తపల్లిలోని విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించి అనంతరం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ జరుగుతున్న తీరును విద్యార్థులు పరిశీలించారు వాటి వివరాలను అక్కడ సిబ్బంది చెప్తుంటే నమోదు చేసుకున్నారు. పాల డైరీలో పాలను సేకరి




ంచేవిధానం, పాశ్చరైజేషన్ ప్యాకింగ్ తయారీ, విధానం, ఇతర తీపి పదార్థాల తయారీని కూడా విద్యార్థులకు అక్కడి సిబ్బంది వివరించారు. మహిళా స్వ శక్తి డైరీ సాధించిన ప్రగతి, విజయాలు, ప్రస్థానం రికార్డులు పాల ఉత్పత్తిలో పురోగమిస్తున్న తీరును డాక్యుమెంటరీ ద్వారా వివరించారు. తదనంతరం గ్రామీణ సహకార బ్యాంకులో విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా ముల్కనూరు గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని వివరించారు. అక్కడి నుంచి నేరుగా కొత్తపల్లిలో గల విత్తనోత్పత్తి కేంద్రానికి చేరుకొని విత్తన ఉత్పత్తి ప్రక్రియ ఎలా జరుగుతుంది..? దానిలోని అంశాలు, ప్యాకింగ్ తదితర విషయాలను విద్యార్థులు పరిశీలించారు. విద్యార్థుల క్షేత్ర పర్యటన చాలా ఆహ్లాదంగా ఆనందంగా జరిగింది. ఈ పాఠశాల "పీఎం శ్రీ" పథకంలో ఎంపికైనందున విద్యార్థులకు క్షేత్ర పర్యటనలు, సందర్శనలు చేయాల్సి ఉన్నందున గ్రామీణ నేపథ్యం, రైతుల పరస్పర సహకారం,ఆర్థిక స్వావలంబన దృష్ట్యా ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద బ్యాంకుకు పేరు ప్రఖ్యాతి గడించిన బ్యాంకుకు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థా నంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు కమలాపూర్ ఎంజే పీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ,సు మారు 700 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సంగీతం, హస్తకళలు,చిత్రలేఖనం, ఆరోగ్య పర్యవేక్షకులు, పాఠశాల సిబ్బంది ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా యండి. జహాంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ ఎన్నిక

**భువనగిరి,జనవరి 29(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా యండి.జహాంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొండమడుగు నర్సింహ బట్టుపల్లి అనురాధ గార్లు ఎన్నికైనట్లు జహాంగీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా జహాంగీర్ మాట్లాడుతూ నాలుగు రోజులపాటు అత్యంత జయప్రదంగా రాష్ట్ర మహాసభలు జరిగాయని తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో ఆర్థిక, సామాజిక సమస్యలతో పాటు కేంద్రంలోని మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న మనువాద, మతోన్మాద విధానాలతో పాటు కార్పొరేట్,ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతం చేయాలని నిర్ణయాలు తీసుకున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై 55





రకాల తీర్మానాలను చేసి వాటి అమలు కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపురం ప్రాజెక్టు తోపాటు ఇతర ప్రాజెక్టులపూర్తి కోసం నిధులు విడుదల చేయాలని, చిన్న నీటి వనరుల కోసం ఉన్న కాలువలు అన్నింటిని పూర్తి చేయాలనిమూసీ ప్రక్షాళన చేసి ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలు అందించాలని, జిల్లాలో పరిశ్రమల ద్వారా వస్తున్న కాలుష్యాన్ని నివారించాలని,అత్యంత కీలకమైన ఎయిమ్స్ హాస్పిటల్ కు నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యాన్ని అందించాలని, భూమి, కూలి, కార్మిక, కర్షక పోరాటాలను కూడా తీసుకొని మూడేళ్లపాటు ఉద్యమి స్తామని జహంగీర్ తెలియజేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తీసుకోబోవు పోరాటాలకు ప్రజలందరూ రాజకీయాల కతీతంగా కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు

# తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ సంఘం డైరీ ఆవిష్కరణ

## పశుసంవర్ధ శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలి

### జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డి శ్రీనివాసరావు

**కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజా జ్యోతి):** వెటర్నరీ ఉద్యోగులంతా కష్టపడి పనిచేసి పశుసంవర్ధశాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ



కార్యాలయంలో కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ

సంచాలకులు పి పెంటయ్య తో కలిసి నాన్ గెజిటెడ్ వెటర్నరీ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం డైరీని జిల్లా సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెటర్నరీ ఉద్యోగుల కృషితోనే రాష్ట్రంలోనే సూర్యపేట జిల్లాకు పశుసంవర్ధక శాఖలో మంచి గుర్తింపు వచ్చిందని ఉద్యోగుల సేవలను కొనియాడారు. వెటర్నరీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు వెంకటేశ్వరరావు, కార్యదర్శి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు, కోదాడ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిరంజీవి, రవికుమార్,మధు, సురేంద్ర, శ్రీనివాస్, మురళి, శేషగిరిరావు, సాయి కృష్ణ, శ్రీనివాసరెడ్డి,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం

### సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి



**రామన్నపేట జనవరి 29 ప్రజా జ్యోతి :** రామన్నపేట మండలం లోని వెల్లంకి-సుంకెనపల్లి, సుంకెనపల్లి నుండి గుంద్రాంపల్లి బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందున రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వెల్లంకి సుంకనపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతుండగా అది గమనించి ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి వెల్లంకి నుండి సుంకెనపల్లి రోడ్డు 4 కిలోమీటర్లకు 1.20కోట్లు, సుంకనపల్లి నుండి గుంద్రంపల్లి 4 కిలోమీటర్లకు 1కోటి రూపాయలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయించడం పట్ల వెల్లంకి, సర్నేని గూడెం, సుంకెనపల్లి, గుంద్రంపల్లి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా సలిగంటి మురళి



**కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** టిడబ్ల్యూజే ఐజెయు ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా సలిగంటీ మురళి నీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పి రెడ్డి కి తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు మురళిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దాడుల నిరోధ కమిటీ అధ్యక్షులు బాదె రాము, ఆవుల మల్లికార్జున్, తూములూరి సత్యనారాయణ రాంబాబు, దశరథ రెడ్డి, హరినాథ్, వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, దామోదర్, కరుణాకర్, రహీం, , నాగరాజు, వాసు, వెలిశాల శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

# ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేత

### కుట్టు మిషన్ అందజేస్తున్న మమత

**ఆలేరు, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఆలేరు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ఆర్ సుధకు ఫౌండేషన్ నిర్వాహకులు మమత కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా నిరుపేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం తమ లక్ష్యమని, పేదరికంలో ఉన్న సుధకు సేవా కార్యక్రమాలలో భాగంగా ఆమెకు కుట్టు మిషన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు తమ సంఘీభావం తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు నిరంతరం కృషి

### పి ఆర్ టిటూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్సీ పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి మోహన్ రెడ్డి

**కోదాడ టౌన్, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గ పి ఆర్ టి యు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ, పిఆర్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించామని, ఇక ముందు కూడా ఉపాధ్యాయ సమస్యలైన పెండింగ్ బిల్లుల మంజూరు, మెరుగైన పిఆర్సి, పెండింగ్ లో ఉన్న డిఏలు మంజూరు చేయించడం, ప్రతి సంవత్సరం బదిలీలు ప్రమోషన్లు




జరిపించడం, సిపిఎస్ రద్దు కోసం కృషి చేయడం, హెల్త్ కార్డు మంజూరు ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పిఆర్టియు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ని గెలిపిస్తే ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావడంతో పాటు ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, మాజీ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఓరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### రాంగ్ పార్కింగ్ చేస్తే జరీమానాలు తప్పవు

### శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

### కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**కోదాడ రూరల్ జనవరి 29 (ప్రజాజ్యోతి ):** ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా కోదాడ పట్టణంలోని ఖమ్మం ఎక్స్ రోడ్ వద్ద ఆటో డ్రైవర్లకు వాహన చోదకులకు రాంగ్ పార్కింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఓవర్ స్పీడ్, ఇన్సూరెన్స్ లేకపోవడం వంటి కారణాలచే ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలుంటాయని తెలిపారు. వ్యాపారస్తులు, వాహనదారులు పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఖమ్మం ఎక్స్ రోడ్, బస్టాండ్ సెంటర్, హుజూర్నగర్ ఎక్స్ రోడ్డు పలు ప్రాంతాల్లో ఇరువైపుల ఉన్న వ్యాపారులు తమ కస్టమర్ల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై నిలుపరాదని అన్నారు. వైన్స్, బ్యాంక్, షాపింగ్ మాల్స్




వద్ద రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని అన్నారు. త్రీ వీలర్ అటోలు కూడా రోడ్డు పైనే పార్క్ చేస్తూ రూల్స్ అతిక్రమిస్తున్నారని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల రోజులుగా రాంగ్ పార్కింగ్ చేసిన 20 మంది పై వాహన చోదకులకు జరిమానాలు విధించినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, సిబ్బంది, వాహన చోదుకులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పార్వతీ పరమేశ్వర కమిటీ సభ్యులు

**రామన్నపేట జనవరి 29 ప్రజా జ్యోతి :** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ఇటీవల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాపోలు రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి,పబ్బు వెంకటేశం, మామిడి చందన హైదరాబాదులో శాసనసభ్యులు వేముల వీరేశంను కలిసి



కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుక్క శ్రవణ్ కుమార్, గంజి రమేష్, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రైతు సంఘం నాయకులు కూనూరు రమేష్, శివాలయం మాజీ చైర్మన్ పున్న శేషాద్రి, సీతారామచంద్రస్వామి మాజీ డైరెక్టర్ పున్న వెంకటేశం, కూనూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ డైరీ ఆవిష్కరణ




**అడ్డగూడూర్ జనవరి 28 (ప్రజాజ్యోతి)**ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ డైరీ ఆవిష్కరణకు కు వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య ఆధ్వర్యంలో హైద్రాబాద్ వెళ్లిన ఎస్సి ఎస్టీ మోత్కూర్ విద్యుత్ ఉద్యోగులు, హైదరాబాద్ మహా నగరం లోని మింట్ కాంపౌండ్ అంబేద్కర్ స్ఫూర్తి భవనం వద్ద తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల 2025 నూతన సంక్షేమ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ బాలెంల దుర్గయ్య ఆధ్వర్యంలో పాల్గొన్న ఎస్సి ఎస్టీ భువనగిరి డివిజన్ జనరల్ సెక్రటరీ విరుగు శ్రీనివాస్ మోత్కూర్ సబ్ డివిజన్ నాయకులు ఆడెపు శ్రీకాంత్, కేశగళ్ల మత్స్యగిరి పాల్గొనడం జరిగింది.

# గద్దర్ ను అవమానించడం పట్ల ఖండన



**సంస్థాన్ నారాయణపురంజనవరి 29, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజా గాయకుడు గద్దర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ అవమానించడం పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన గద్దర్ ను అవమానించడాన్ని ఖండించారు. మతోన్మాద బిజెపి పార్టీకి చెందిన బండి సంజయ్ ప్రజా గొంతుకైనా గద్దర్ లాంటి వారిని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరెంటు బిక్షపతి నాయక్, కార్యదర్శి ఏపూరి సతీష్, నాయకులు కత్తుల లక్ష్మయ్య, కరెంటు శ్రీరామ్, కరెంటు బస్సీనాయక్, గోపి నాయక్, కొరిమిద్ద యాదయ్య, ఈమాలి, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 29, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న పేదవారిని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఆదుకుంటున్నాడని టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల సోమనబోయిన అశోక్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని దశదినకర్మకు కర్నే ప్రభాకర్ క్వింటాలు బియ్యం నిత్యవసర వస్తువులు పంపించారు. వాటిని బుధవారం కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ నాయకులు అందజేశారు. గ్రామంలో పేదలకు ఆపద వస్తే కర్ణ ప్రభాకర్ ముందు ఉండి ఆదుకుంటున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో బి గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, నాయకులు రాచకొండ గిరి, గుండమల్ల సతీష్ కుమార్, ఎడ్ల సత్తయ్య, బొమ్మగోని రమేష్, సంద శ్రీకాంత్, బండి సుధాకర్, సోమనబోయిన చంద్రశేఖర్, లింగస్వామి, శంకర్ ,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మున్సిపాలిటీ కి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి



**భువనగిరి,జనవరి 29(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి ప్రతి మునిసిపాలిటీకి ప్రత్యేక అధికారి నియామకం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 6,మున్సి పాలిటీలకు,పర్యవేక్షణ అధికారిగా ఒక్కరే ఉండడం వల్ల మునిసిపాలిటీల సమర్థ వంతమైన పాలనకు ఆటంకం ఏర్పడుతుందని ప్రతి మున్సి పాలిటీకి ప్రత్యేక అవసరాలు ప్రత్యేక సవాళ్లు ఉంటాయని అందువల్ల ఒక్కో మున్సి పాలిటీకి ఒక అధికారిని నియమించడం,వల్ల పాలన నాణ్యత పెరుగుతుందని ప్రజల అవసరాలు సమర్థవం తంగా తీర్చడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోగలరని అన్నారు,ఈ కార్యక్రమంలో వేముల అశోక్, మాజీ, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,ఉట్కూరి అశోక్ గౌడ్,జిల్లా నాయకులు ఏలే చంద్రశేఖర్,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పన్నల చంద్రశేఖర్,భువనగిరి పట్టణ అధ్యక్షుడు, రత్నపురం బలరామ్,భువనగిరి మాజీ కౌన్సిలర్లుజనగాం కవిత , బొర్ర రాకేష్,ఉదయగిరి విజయ్ ఉదరి లక్ష్మి,నల్ల మాస సుమా మరియు,జిల్లా అధికార ప్రతినిధి,నీలం రమేష్ భువనగిరి మండల అధ్యక్షులు సిహెచ్,సురేష్ రెడ్డి,మంగు నర్సింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంఘామం లో పుణ్య స్నానాలు ఆచరించిన ధన్ పాల్ పరివారం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్నా మహాకుంభమేళకు నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా వెళ్లడం జరిగింది. మౌని అమావాస్య రోజున ప్రయాగ్ రాజ్ లోని గంగ, యమున, సరస్వతి నదుల పవిత్ర కలయిక అయిన త్రివేణి సంఘామంలోని కుటుంబ సమేతంగా పవిత్ర స్నానాలు ఆచరించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ మహాకుంభమేళా అన్నిటికంటే అతి పవిత్రమైనది అని అతి పెద్ద సాధు, సన్యాసుల కలయిక ఈ మహా కుంభమేళా అన్నారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంఘామంలో స్నానం ఆచరించడం వల్ల పాపాలు తొలగిపోయి పుణ్యం, మోక్షం లభిస్తుందని భక్తులందరి నమ్మకం అన్నారు. ఈ కుంభమేళాకు దేశ నలుమూలల నుండే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు కోట్ల సంఖ్యలో రావడం ప్రపంచ వ్యాప్తంగా మన సనాతన హిందూ ధర్మాన్ని ప్రతిబింభించేల ఉందన్నారు. సామాన్య భక్తులకు సైతం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి తెలంగాణ భక్తులందరి తరపున ధన్యవాదములు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేకు త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ అందజేత



**నాగిరెడ్డిపేట్,జనవరి29 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగేశ్వర ఆలయ కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని బుధవారం నాగిరెడ్డిపేట్ మాజి జడ్పీటీసీ మనోహర్ రెడ్డి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ కు హైదరాబాద్ లోని తన నివాసంలో అందచేశారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ విశిష్టత తెలియాలనే ఉద్దేశ్యంతో ముద్రించబడిన ఈ క్యాలెండర్ ఎంతో బాగుందని, ఇంత ప్రాచీనమైన దేవాలయ క్యాలెండర్ తీసుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మున్ముందు దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేయడం జరిగింది. త్వరలోనే మరుగున పడిన ఆలయ విశిష్టతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి దిశగా ప్రణాళికలు చేసి ప్రభుత్వానికి అందచేస్తానని తెలిపారు. .

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీకి సన్మానం




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డిలో జరిగిన నాలుగు రోజుల సిపిఎం రాష్ట్ర మహాసభల అనంతరం సిపిఎం నూతన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ జాన్ వెస్లీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కార్యదర్శివర్గం ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, జాన్ వెస్లీ సిపిఎం లో సమరశీల పోరాటాలు, మిలిటెంట్ ఉద్యమాలకు అనుకూలంగా ముందుండి పనిచేసిన నాయకుడని, ఆయన ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు మరింత ఉత్సాహంతో ఉద్యమాలలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ప్రధాన కాలువ భూమిని స్వాధీనపరుచుకుంటాం



-డీఈఈ వెంకటేశ్వర్లు

**నాగిరెడ్డిపేట్,జనవరి29(ప్రజాజ్యోతి):** కబ్జాకు గురైన పోచారం ప్రధాన కాలువ భూమిని త్వరలో స్వాధిపరుచుకుంటామని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం పోచారం ప్రధాన కాలువ గెట్టు భూమిని గ్రామానికి చెందిన కిషన్ రెడ్డి అక్రమంగా కబ్జా చేసాడని గ్రామానికి చెందిన జగన్ రెడ్డి పిర్యాదు మేరకు ఎల్లారెడ్డి ఈఈ మల్లేష్,తహశీల్దార్ శ్రీనివాస్ రావు ఎడి సర్వేయర్ తో క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేసి వాటి హద్దులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. కబ్జాదారుడు కబ్జా భూమిలో వరి నాటు వేసి పంటను సాగు చేస్తున్నట్లు వారు గుర్తించారు దింతో కబ్జా భూమిని స్వాధీన పరుచుకొన్నట్లు వారు తెలిపారు. ఈ భూమిలో కబ్జాదారులు చొరవడకుండా కాలువ గట్టు ఎత్తువరకు మట్టిని నింపుతామని అయన తెలిపారు.

# వర్నిలో సీ.హెచ్.సీ, పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, జనవరి 29 : విద్య, వైద్య రంగాల పనితీరులో గణనీయమైన మార్పు కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పాత వర్ని లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఇన్ పేషంట్ వార్డ్, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్ తదితర వాటిని పరిశీలించారు. డ్రగ్ స్టోర్ రూమ్ లోని మందుల నాణ్యత, వాటి కాలపరిమితిని చెక్ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అన్ని రకాల మందులు ఆసుపత్రిలోనే ఉచితంగా అందిస్తున్నారా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటిస్తూ, మెరుగైన సేవలు అందించాలన్నారు.

అనంతరం కలెక్టర్ పాత వర్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, జ్యోతిబాపూలే గురుకులాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ , కిచెన్ లను తనిఖీ చేసి బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయల సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని నిర్వాహకులను ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థినులతో ఆంగ్లం సబ్జెక్టులోని పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలలో రాణించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. కాగా, ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తేగా, అదనపు తరగతి గదులను మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఆదర్శనీయుడు జర్నలిస్టు మల్లెపూల నరేందర్










### నుడా చైర్మన్ కేశ వేణు క్రీడాకారులకు బహుమతులు ప్రధానం ....

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 29** :జర్నలిస్టు స్వర్గీయ మల్లెపూల నరేంద్ర కుమార్ నిబద్ధతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది నేటితరం జర్నలిస్టులకు ఆదర్శంగా నిల్చారని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు మల్లెపూలు నరేంద్ర కుమార్ 34 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహశీలి 1991 జనవరి 29న ముదక్ పల్లి వద్ద పోలీస్ నక్సలైట్ల ఎదురుకాల్పులలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. చిన్న వయసులోనే వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ఉండి వార్తలను రాసేవారని అన్నారు. ఆయన గ్రామీణ ప్రాంత విలేఖరిగా పని చేస్తూ ఆ ప్రాంతాలలో ప్రభుత్వం స్పందించే రీతిలో ప్రజల సమస్యలను కండ్లకు కట్టినట్లు కథనాలు రాసేవారని అన్నారు. నాడు రవాణా సదుపాయం ఉండేది కాదు. అయినప్పటికీ తనకు ఏదైనా సమాచారం తెలిస్తే అక్కడికి తప్పకుండా వెళ్లి ఆ వార్తను కవర్ చేసేవారు. ఇందులో భాగంగానే జనవరి 29 న న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి పోలీస్ నక్సలైట్ల మధ్య జరిగిన ఎదురు కాల్పులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సంఘటన జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి ఆయనను గుర్తుంచుకొని ఆయన పేరిట కార్యక్రమాలు నిర్వహించడం నిర్వాహకులను, సహకారాలు అందిస్తున్న వారిని అభినందించారు. ఒక వ్యక్తి మృతి చెందితే ఆయన పేరిట ఐదు సంవత్సరాలు వరకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించి మర్చిపోతారు. కానీ జర్నలిస్టు నరేంద్రను 34 సంవత్సరాలుగా స్మరించుకుంటూ ఆయన పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం బహుశా ఎక్కడ లేదని అన్నారు. దీనిని ఇలాగే కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం జర్నలిజం దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. జర్నలిస్టులను కష్ట కాలంలో ఆదుకోవడానికి ఏర్పాటుచేసిన వెల్ఫేర్ కమిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు లు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్న వారి కుటుంబ పోషణ కు సరిపడే ఆదాయం రాకపోవడం శోచనీయమన్నారు. మరో అతిథి బాపూజీ వచనాలయం కమిటీ ఛైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ జర్నలిజంలో మంచి గుర్తింపు పొందిన జర్నలిస్టుగా నరేందర్ గుర్తింపు పొంది ఆనాతి కాలంలోనే మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అందరితో మంచి స్నేహం కలిగి ఉన్న నరేందర్ కవిగా రచనలు కూడా చేశారని గుర్తు చేశారు. ఒకప్పుడు జర్నలిజం వృత్తిలో తక్కువ మంది కొనసాగవారు. ఇప్పుడు అనేక వృత్తిలో కొనసాగుతుండడం సంతోషకరం. కానీ జర్నలిస్టులకు సరైన జీతభత్యాలు లేకపోవడం దుర్భారమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఇలా కొనసాగిస్తూనే మరింత సంపాదన కోసం మరో మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. బాపూజీ వచనాలయంలో కమిటీలో ఐదుగురికి చోటు కల్పిస్తామని, ప్రెస్ క్లబ్ నుంచి పేర్లు అందజేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టు నరేంద్ర ను గుర్తుంచుకొని 34 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ తమలో ఐక్యత బావాన్ని కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర సోదరులను అభినందించారు. ప్రజాగళం పత్రిక సీఈవో కొక్కు రవికుమార్ ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు.

**విజేతలకు బహుమతుల ప్రధానం...** జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 34 వర్ధంతి పురస్కరించుకొని జర్నలిస్టులకు ఏర్పాటుచేసిన షటిల్ బ్యాట్మెంటన్ క్యారం పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. క్యారం పోటీలలో గెలుపొందిన సంజీవరెడ్డి సదానంద్ లకు ప్రథమ బహుమతి, డాన్స్ రాజు శ్రీకాంత్ లకు ద్వితీయ బహుమతులను ప్రధాన చేశారు. అలాగే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీకాంత్, భాను తేజ లకు ప్రథమ బహుమతి, గంగా దాస్ దశరథులకు ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైరా శేఖర్, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, స్పోర్ట్స్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు సాంబయ్య, కన్వీనర్ మల్లెపూల నరసయ్య, టీయు డబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షుడు రజినికాంత్, ఉపాధ్యక్షుడు బాలు కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే, సీనియర్ పాత్రికేయులు పాకాల నరసింహులు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసు లో ఒకరికి జైలు శిక్ష



**రామారెడ్డి జనవరి 29 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా పరిధిలోని బాలికపై లైంగిక దాడి కేసు(పోక్సో)లో నేరస్తుడు అయిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా,54 సం,గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.10వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.దేవనిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 10ఏళ్ల మైనర్ బాలిక 2020 సెప్టెంబర్ 27 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై కామారెడ్డి మండలం,రాజీవ్ గృహ కల్ప వడ్లూరు చెందిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి మాదిరిగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు బీడీ కారుకనకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2020 సెప్టెంబర్ 27న స్థానిక దేవనిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు,వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 5,సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.10 వేలు జరిమానా విధించడం జరిగింది.ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పీ లక్ష్మీనారాయణ, సోమనాధం,ఎస్ఐ జ్యోతి,పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు,కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి,ప్రస్తుత ఎస్ఐ రాజు,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి.మురళి,కోర్ట్ కానిస్టేబుల్ దేవి చంద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## గోదారమ్మకు పోటెత్తిన భక్తులు....

. భక్తులతో కిటకిటలాడిన త్రివేణి సంగమం.



**రెంజల్, జనవరి 29(ప్రజాజ్యోతి ):** మౌని అమావాస్య పురస్కరించుకొని బుధవారం రోజున కందకుర్తి గ్రామంలో గల త్రివేణి సంగమంకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి నదిలో పుణ్య స్నా నాలు ఆచరించి శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం నది ఒడ్డున గంగా హారతి కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన బీ టాపర్స్ విద్యార్థులు







**రాజంపేట (కామారెడ్డి) జనవరి 29 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డి జిల్లా ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో కామారెడ్డి జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివేకానంద బీ టాపర్ పాఠశాల విద్యార్థులు హర్షిత, వృందా జైన్, రిషిక, సంజు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రవిరెడ్డి, ప్రిన్సిపాల్ చందుపట్ల శ్రీకాంత్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు దిలీప్, ఉపాధ్యాయులు ముదాం శ్రీధర్, శశిప్రీతం పాల్గొన్నారు.

# నేటి నుంచి బీరప్ప స్వామి జాతర ప్రారంభం.



**టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గొల్ల కుర్మల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్పస్వామి దేవాలయం జాతర మహోత్సవాలకు ముస్తాబయింది. ఒగ్గుబీర్లవారితో అనేక రకాల విన్యాసాలతో నిర్వహించే ఉత్సవం వారం రోజుల పాటూ కొనసాగనుంది. జాతరకు సంబందించి అన్ని రకాల వసతులతో పాటూ ఎర్పాట్లను నిర్వహకులు పూర్తి చేశారు. దేవాలయాన్ని రకరకాల రంగులతో, విద్యుత్ కాంతులతో ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 07వ తేది వరకు ఉత్సవాలలు కొనసాగనున్నాయి. ఈనెల 30న మంద పోచమ్మకు. 31 న మైలబోనం తీయుట, ఫిబ్రవరి 01న గంగకు వెళ్లుట, 02న బీరప్పస్వామికి బోనాల ఊరేగింపు, 03న బీరప్ప స్వామి కామరాతి కల్యాణం, 04న నాగవెల్లి వేళాలతో కథ చెప్పుట, 05న పాలు పొంగిచుట, సల్లలు చేయుట, 06న బొబుగొండకు బోనాల ఊరేగింపు. మద్యాహ్నం గ్రామంలో గ్యారడి విద్య. రాత్రి కథ చెప్పుట, 07న కడపలు కడుగుట బీర్లవారు వెళ్లిపోవుట వంటి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. జాతర ఉత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, జహిరాబాద్ ఎంపీ సురేషెషెట్కార్లు రానున్నట్లు నిర్వహకులు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# కోటిలింగాల ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు

**శివమాలలో ఉన్న శివ స్వాములు**

**ఆలయ అధ్యక్షులు సుదీర్ పటేల్**



**జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం లోని శ్రీ కోటిలింగాల స్వామి సంగమేశ్వరుని దేవస్థానం రాయికోడు మండల పరిధి ధర్మపూర్ గ్రామంలోని మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. దేవాలయనికి భక్తులు గ్రామస్తులే కాకుండా తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక నుండి అధిక సంఖ్యలో వచ్చి శివలింగాన్ని దర్శించుకున్నారు. వచ్చే అమావాస్య శివరాత్రి సందర్భంగా శివ మాలలో ఉన్న శివ స్వాములు వచ్చి ఆలయంలో భక్తి పాటలతో మారు మోగించారు. అనంతరము భక్తులకు అన్న సమర్పణ చేయడం జరిగిందన్నారు. దేవాలయ పూజారులు దేవాలయ అధ్యక్షులు సుధీర్ పటేల్, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గోకర్ణేశ్వర ఆలయంలో అమావాస్య సందర్భంగా ఉమామహేశ్వర పూజ అన్నదాన కార్యక్రమం



**ప్రజా జ్యోతి/ రేగోడ్:** అ మావా స్య సందర్భంగా మండల కేంద్రమైన రేగో డ్ లో అమావాస్య సంద ర్భంగా గోకర్ణే శ్వర ఆల య ంలో ఉమామహేశ్వర వ్ర తం గురు స్వామి శంకర్ దంప తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూజారి మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధార్మిక చింతనతో, దైవానుగ్రహ పాత్రులు, కావాలని వారు తెలిపారు. ప్రతి అమా వాస్య రోజున వ్రతం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు భజన భక్త బృందం, గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**- మాదిగ జేఏసి నేతల పిలుపు**

**జగదేవపూర్: జనవరి29(ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు..వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ ఉప కూలాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మండల జేఏసీ, ఎంజేఎఫ్, ఎంఈఎఫ్ నేతలు యాదగిరి, రాజు, బాలకిషన్, బాబు, రామస్వామి పిలుపు నిచ్చారు. బుధవారం జగదేవపూర్ మండలంలో చాట్లపల్లి, జంగంరెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్ గ్రామాల్లో ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరించారు. కొండపోచమ్మ ఆలయంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేలా చూడు తల్లి అంటూ అమవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరురా డప్పుల చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేసింది అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించిన నుండి మాదిగలకు మాత్రమే కాదు సబ్బండ వర్గాల కోసం పని చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారానే అందిన ఫలాలు నేడు అన్ని కులాలు పొందుతున్నాయని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం రావడం మంద కృష్ణ మాదిగ కృషి అని అన్నారు. ఎ బి సి డి వర్గీకరణ అమలు జరిగితే మాదిగలతో మాదిగ ఉపకులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం వర్గీకరణ అవసరమని తెలిపారు. మ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, కరుణాకర్, కార్యదర్శులు మల్లేశం, కోశాధికారి బాబు, ప్రచారం కార్యదర్శి పైసా స్వామి, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక కనకయ్య, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కుమార్, గ్రామ నాయకులు సాయిలు, కిషన్,నర్సింలు, కనకయ్య, గ్రామ పెద్దమనుషు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంబరాలు

- ఆత్మీయ భరోసా ఖాతాలో జమ
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
- బర్దిపూర్ మహిళలు, గ్రామస్తులు

**జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఉపాధి హామీ కూలీలు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలులో భాగంగా ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ గ్రామాన్ని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా క్రింద 77 మంది ఎంపిక కాగా వారి ఖాతాలలో రూ. 6 వేల చొప్పున నగదు ప్రభుత్వం జమ చేయడంతో బుధవారం బర్దిపూర్ ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ధన్యవాదాలు సీఎం" అంటూ చిత్రపటానికి పాలాభి షేకం నిర్వ హించారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలో మహిళలు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి 592 మంది రైతులకు రైతు భరోసా క్రింద రు.67 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని 303 ఇందిరమ్మ గృహాలు, దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూ రయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అధికారులు సిద్ధం చేశారని పేర్కొన్నారు. బర్దిపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడంపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావు పాటిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



# వినూత్న ఆలోచనలతోనే పాఠశాలల అభివృద్ధి

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక / కుకునూరు పల్లి :** వినూత్న ఆలోచనలను అమలు చేస్తూ విద్యార్థులను అన్ని విషయాల్లో ప్రమాణాలు పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్ ను కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు ఉపాధ్యాయులు తమ తమ ఆలోచనలను వినూత్నంగా అమలు చేస్తే విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తిప్పారం పాఠశాల ఉపాధ్యాయులు వినూత్నంగా ఒక్కో విద్యార్థి ఫోటోతో పాటు పాఠశాలలో జరిగిన కార్యక్రమాల ఫోటోలను సమకూర్చి ప్రత్యేకంగా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయ మన్నారు.




కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు రాజ్ బహదూర్ పిఆర్టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టీపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సత్య కృష్ణ, మండల అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా కౌన్సిలర్ కొండి మల్లారెడ్డి, తిప్పారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, రామకృష్ణారెడ్డి, కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ రెడ్డి ఉన్నారు.

# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**

**ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలి**

**రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ**

**రాయపోల్ జనవరి29(ప్రజాజ్యోతి) :** పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలా మంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే మరో పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం అనడం సిగ్గుచేటు అన్నారు

# బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5కోట్ల 13లక్షల నిధులు మంజూరు

**- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు**



**చిన్నకోడూర్ ,జనవరి 29 (ప్రజా జ్యోతి):**సిద్ది పేట నియోజకవర్గం లో ని ఐదు మండలాల్లో ప లు బిటి రోడ్ల మరమ్మ త్తులకు రూ.5 కోట్ల 13 లక్షల నిధులు మం జూరు. అయినట్లు మా జీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇటీవల ప లు రోడ్లు పాడయ్ పోయి ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారి ఒదన్నారు.. నియోజకవర్గం లోని నారాయణ చిన్నకోడూర్ మండలం లోని చిన్నకోడూర్ చౌడారం వెళ్లే రహదారి లో చిన్న కోడూర్ పిడబ్ల్యూటి నుండి చౌడారం వరకు ముదున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కు రూ.1కోటి 58లక్షలు, నారాయణరావు పెట మండలం లోని కోదండరావుపల్లి గ్రామం నుండి లక్ష్మి దేవి పల్లి ఎస్సి కాలనీ వరకు కిలోమీటరన్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.66.30లక్షలు, నంగునూర్ మండలం లోని అక్కెన పల్లి నుండి కరీంనగర్ జిల్లా బర్డర్ వరకు కిలోమీటరన్నార. రోడ్డు మరమత్తుకు రూ.59 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలం లోని బూరుగుపల్లి వడ్డెర కాలనీ నుండి ఎన్సాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని తిప్పర వేణి కాలనీ వరకు కిలోమీటరన్నరకు రూ.66.74 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలం లోని రఘూవాపూర్ నుండి హాసన్ మీరా పూర్ వరకు దాదాపు 4 కిలోమీటర్లు రూ.1 కోటి 63 లక్షలు మంజురు అయ్యాయని తెలిపారు.. వెంటనే పనులు ప్రారంభించాలని సంబందిత అధికారులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశించారు.

# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**జగదేవపూర్: జనవరి29 (ప్రజా జ్యోతి):**పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ యూత్ నాయకుడు అలేటి సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసచేశారని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో యాసంగిలో వాగులన్నీ నిండుకుండలా మారాయని, ప్రస్తుతం వాగులన్నీ ఒట్టిపోతున్నాయని వాపోయారు. మల్లన్నసాగర్ నుండి వెంటనే నీరు వదిలి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు.

# విఠలాపూర్ లో విఠలేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



**చిన్నకోడూర్ ,జనవరి 29(ప్రజా జ్యోతి):**మండల పరిధి విఠలాపూరం గ్రామంలోని అమావాస్య పురస్కరించుకొని విఠలాపూర్ గ్రామంలోని విఠలేశ్వర స్వామికి. పువ్వులు. పండ్లు ఫలహారాలు. నైవేద్యాలతోని గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నిసార్లు మాట తప్పుతారు రేవంత్ రెడ్డి!

**మాట తప్పడం.. మడమ తిప్పడమే కాంగ్రెస్ మార్క్ పాలనా**

**మాట మార్చడంలో అపరిచితుడిని మించిన రేవంత్ రెడ్డి**

**మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య**

జగదేవపూర్ : జనవరి 29(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నారని మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధాచారం కనకయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇంకెన్నిసార్లు మాట తప్పుతారు సీఎం రేవంత్ రెడ్డి అని



బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ప్రశ్నించారు. మాట తప్పడం - మడమ తిప్పడం.. ఇదేనా కాంగ్రెస్ మార్కు పాలనా అని ప్రశ్నించారు. పథకాల అమలులో ఇంకా ఎన్నిసార్లు మాట మార్చుతారు? ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు? అని ప్రశ్నించారు. 2023 డిసెంబర్ 9న రుణమాఫీ అని మొదటిసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15న అని ఇంకోసారి, దసరాకు అని మరోసారి అని చెప్తూ పోయిన ప్రభుత్వం ఈరోజు వరకు 20 లక్షల మందికి రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుబంధు తీసుకుంటే రూ.10 వేలు.. ఆ తర్వాత తీసుకుంటే రూ.15 వేలు వస్తాయని నమ్మించి నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలంలో రైతుభరోసా ఎగవేశారని.. సంక్రాంతికి, జనవరి 26కు ఇస్తామని చెప్పి ఇప్పుడు మార్చి 31 అంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే రేవంత్ దాన్ని ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేశారన్నారు. రూ.4 వేల పింఛన్, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, విద్యాభరోసా కార్డు, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి సహా హామీలన్నీ ఇందిరమ్మ రాజ్యంలో ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలని ఎద్దేవా చేశారు..!

# రక్షణశాఖ భూములలో అక్రమ నిర్మాణాల కూల్చివేత..







## కోర్టు ఆదేశాలతో నిర్మాణాలను తొలగించిన అధికారులు..

**సికింద్రాబాద్ /కంటోంమెన్మెట్ 29 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రక్షణశాఖ భూములలో వెలసిన ఆక్రమ నిర్మాణాలను రక్షణ శాఖ,కంటోన్మెంట్ అధికారులు బుధవారం పూర్తిగా నేలమ్మటం చేశారు .సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో రక్షణ మంత్రిత్వశాఖ బి3 కేటగిరికి చెందిన190వ బంగ్లాలో గత కొన్ని సంవత్సరాల క్రితం వెలసిన అక్రమ నిర్మాణాలను డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు,బోర్డు ఇంజనీర్లు, ఫణికుమార్ , ఉమాశంకర్ ల పర్యవేక్షణలో సంయుక్తంగా బోయినపల్లి పోలీసుల బందోబస్తు నడుమ రెండు జేసీబీ ల తో కూల్చివేసారు . దీంతో ఈ కలశాలలో సుమారు 4 నుండి 6 లక్షల రూపాయలు డొనేషన్ లు కట్టి అడ్మిషన్ తీసుకుని చదువుకుంటున్న విద్యార్థులు రోడ్డున పడ్డారు , ఈ కలశాల అనుమతులు భవనము కు సంబంధించిన అనుమతుల విషయము తెలియక మోసపోయాము అంటూ విదేర్థులు ఆవేదన వ్యక్తం చేసారు . బోయినపల్లి లోని మల్లారెడ్డి గార్డెన్ ప్రక్కన వున్నా 190వ బంగ్లాలో వెలసిన అక్రమ నిర్మాణాల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు.ఇదే తరహాలో కంటోన్మెంట్ ఏరియాలోని రక్షణ శాఖ భూములలో వెలసిన మరికొన్ని బంగ్లాలను కూడా త్వరలోనే కూల్చివేస్తామని అధికారులు తెలిపారు.కంటోన్మెంట్ ఏరియాలో రక్షణ శాఖకు సంబంధించిన భూములను కబ్జా చేస్తే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు.అలాంటి వారి పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డు ఏరియాలోని రక్షణ శాఖ భూములలో కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టిన సమాచారం ఉందని,వాటి విషయాలలో విచారణ జరుపుతున్నామని అలాంటి అక్రమ నిర్మాణాలను కూడా గుర్తించామని,త్వరలోనే అలాంటి నిర్మాణాల పట్ల కూడా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.గత కొన్ని సంవత్సరాల నుండి అన్యాక్రాంతం అవుతున్న కంటోన్మెంట్ రక్షణ స్థలాలను కాపాడే క్రమంలో అధికారులు ఈ కూల్చివేతలు ప్రారంభించారు.మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాజీవ్ గాంధీ ఏవియేషన్ అకాడమీతో పాటు వ్యాపారం కోసం వాడుకుంటున్న రక్షణశాఖ భూములను అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.ఈ కూల్చివేతలలో స్థానిక కంటోన్మెంట్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హాఫిజ్ పెట్ డివిజన్ పలు సమస్యలపై అభివృద్ధి పనులపై ఈ పాదయాత్ర

### నిర్వహించిన పిఏసీ చైర్మన్ గాంధీ

### కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):** ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కాలనీ లో పాదయాత్ర చేసిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా యూత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో సీసీ రోడ్లు వేయాలని,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...యూత్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని,యూత్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, సీసీ రోడ్ల ను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని,సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేశారు,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని,సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ శ్రీదేవి, ఏ ఈ ప్రతాప్ ఇదే నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం కోసం పట్టణ పోలీసులు స్పెషల్ డ్రైవ్





**తాండూర్ జనవరి 29 ప్రజా జ్యోతి:-** తాండూరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం కోసం పట్టణ పోలీసులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి , (ఐపీఎస్), తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోని పలు జూనియర్ కళాశాలలు, పాఠశాల వద్ద పట్టణ ఎస్సై రమేష్ నేతృత్వంలో ప్రత్యేక నిఘా పెట్టామని పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వయసు కలిగిన బాలురు ( మైనర్ డ్రైవింగ్)వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని దానిని నివారించడం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. 18 ఏళ్ల లోపు వయసు కలిగిన విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి 23 మందితో పాటు వాహన యజమాని పైన వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఈ చలాన్ విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా మరికొందరిపై కేసు నమోదు చేసి తాండూర్ మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మరో 17 మంది వాహనదారులు హెల్మెట్, వాహన పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపినట్లు గుర్తించడంతో ఈ చలాన్ విధించి హెచ్చరించామన్నారు. మరో మారు పట్టుపడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల చివరి వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమములు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





-కళ నృత్య ప్రదర్శనలు ఆరోగ్య ప్రదాయిని

-చదువులో రాణిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

-కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఆశలత

**తాండూర్ జనవరి 29 ప్రజాజ్యోతి:-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అయినెల్లీ గ్రామ శివారులో కొనసాగుతున్న కస్తూరిబాగాంధీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) ఆశలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు గిరిజన సాంప్రదాయ దుస్తులను ధరించి కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు కళా సంస్కృతితో పాటు చదువులో కూడా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక సమూహంలా ఉన్న విద్యార్థులందరూ కూడా ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఏడాది పాటు చదివిరారు దానికి తగిన ప్రతిఫలం సాధించడం కోసం ఇదే ఆఖరి ఘటమని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జయప్రసాద్ కు ఘన సన్మానం



-మెరుగైన వైద్య సేవలకు గుర్తింపు గానే అవార్డు

-కార్పెంటర్ సంగమ అధ్యక్షుడు సంగమేశ్వర్

**తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి:-** తాండూర్ పట్టణానికి చెందిన ప్రముఃఖ వైద్యుడు ఎం. జయప్రసాద్ ను తాండూర్ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగమేశ్వర ఆధ్వర్యంలో బుధవారం రోజు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు వురు సంఘ ప్రతినిధులు మాట్లా డుతూ తాండూర్ పట్టణంలోని ఎం తో మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యుడు జయప్రసాద్ కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ద్వారా మెదక్ జిల్లాలో ఉత్తమ డాక్టర్ అవార్డును అందుకోవడం సంతోషకరమని అన్నా రు. తాండూరు ప్రాంతంలో ఒక మంచి వైద్యుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ జయప్రసాద్ అందరికీ ఆప్త మిత్రుడు అన్నారు. ఈ కార్యక్ర మంలో తాండూర్ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్ల సంగమేశ్వర్, సంఘం సభ్యులు సత్యానారాయణచారి, రాములుచారి,బ్రమ్మయ్య చారి,ఆంజనేయులు,నారాయణచారి , భీమేష్ చారిలు ఉన్నారు.

# దేశంలో క్షీణించిన శాంతి భద్రతలు: బీఎస్పీ

### బీజేపి పాలిత ప్రాంతాల్లో బీఎస్పీ నాయకులపై హత్యలు.

### హర్ విలాస్ రజ్జుమాజరా హత్య హేయామైన చర్య

### ఖండించిన బిఎస్పీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి పీపడ్ పల్లి మోహన్



**సంగారెడ్డి జనవరి 29 (ప్రజా జ్యోతి) :** దేశంలో శాంతిభద్రతలు క్షిణించాయని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ పిపాడ్ పల్లి మోహన్ అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాలలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై హత్యలు,దాడులు జరగడమే ఇందుకు నిదర్శనమని ఆరోపించారు.జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన హర్యాన రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ కార్యదర్శి హర్ విలాస్ రజ్జుమాజరా హత్యను ఖండిస్తూ త్వరలో నిరసన కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశంలో బహుజన్ సమాజ్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక హత్యలు,దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు.మహనీయుల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకువెళ్లే బహుజన నాయకులపై భారతీయ జనతా పార్టీ కుట్రపన్ని హత్యలు, దాడులకు పాల్పడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.గత ఆరు నెలల క్రితం తమిళనాడు బీఎస్పీ చీఫ్ ఆర్మ్ స్ట్రాంగ్ ను హతమార్చడం జరిగిందన్నారు.నేటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొలేదన్నారు.మహనీయుల సిద్ధాంతాలను దేశంలో లేకుండా చేయడానికి భారతీయ జనతా పార్టీ కుట్ర పడుతుందన్నారు.హర్ విలాస్ రజ్జుమాజరా ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# మార్కెట్ యార్డు హమాలీల సమస్యలు పరిష్కారానికి కృషి....

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్..



**సికింద్రాబాద్ /కంటోంమెన్మెట్ (ప్రజాజ్యోతి) :** బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ లో పనిచేసే ప్రైవేటు హామాలీలు గత 30సంవత్సరాలుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని హమాలీల సంఘం అధ్యక్షులు ఉగ్రం రాములు ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కు బుధవారం కలసి వినతిపత్రం అందజేశారు.వారి సమస్యలను కూలంకుషంగా విన్న ఎమ్మెల్యే వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబుతో మాట్లాడి వారికి భోజనం చేసి విశ్రాంతి తీసుకోవడానికి హాలు,మూత్రశాలల ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.మార్కెట్ యార్డులో నెలకొన్న హమాలీల సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు అయ్యేలా సంబందిత మంత్రితో మాట్లాడి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా మార్కెట్ యార్డులో ఎలాంటి సమస్యలను తనకు నేరుగా తెలియజేయవచ్చని సూచించారు.

# పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

### ఇంటి యజమానుల ఆశీస్సులతో విజయం సాధిస్తా...చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజ న్పాపిరెడ్డి నగర్ బస్తి స ంక్షేమ సంఘం ఎన్నికలు ఫిబ్రవరి 7 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగునని పాపి రెడ్డి నగర్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఒకసారి ప్రధాన కార్యదర్శిగా ఇంటి యజమానుల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొందానని, గత ఎన్నికల్లో అధ్యక్షునిగా గెలుపు దిశగా వెళ్లి స్వల్ప మెజారిటీతో గెలవలేకపోయానని అన్నారు. జరగబోయే ఎన్నికలలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఇంటి యజమానుల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదవిలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటూ పాపిరెడ్డి నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల సహాయ సహకారలతో బస్తీ అభివృద్ధితో పాటు పలు ప్రభుత్వ పథకాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు అందజేసేందుకు తన వంతు కృషి చేశానని తెలిపార్ను. మునుముందు మీ ఇంటి యజమానుల ఆశీస్సులతో ఇంకా సేవ చేసేలా నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని పాపిరెడ్డి నగర్ యజమానులను శ్రీధర్ రెడ్డి కోరారు. ఏడో తారీఖు నాడు శ్రీ నల్ల పోచమ్మ ఆలయం రోడ్ నెంబర్ 9లో జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ ఒకటి (1) టైగర్ (పులి) గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో విజయం ఇవ్వాలని శ్రీధర్ రెడ్డి కోరారు.

# లక్ష డప్పుల,వెయ్యి గొంతులక కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం రండి..

### మండల అంబేద్కర్ సంఘల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్...



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 29 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని చౌడాపూర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ పిలుపునిచ్చారు.డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా,అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగిoది..నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ళ పంపిణీ




**చొప్పదండి, జనవరి 29 ( ప్రజా జ్యోతి):** లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ఆధ్వర్యంలో బుధవారం లయన్స్ భవన్ చొప్పదండి వద్ద పేద విద్యార్థినులకు సైకిల్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి పర్మనెంట్ ప్రాజెక్టు అయిన ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా పేద విద్యార్థినీ విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయడం గొప్ప విషయమన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా భవిష్యత్తు లో మరిన్ని ఉత్తమమైన, పేద విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన సహాయం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం, కార్యదర్శి కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మామిడి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, చింతల రవి, సభ్యులు తొడుపునూరి లక్ష్మయ్య,నలుమాచు సుధాకర్, మాదూరి శ్రీనివాస్, కొల్లూరి ఆంజనేయులు, తాటిపెల్లి అంజయ్య, కోదూరి కృష్ణ మూర్తి, సిరిపురం రాజు,బొల్లం సాంబమూర్తి, పిట్టల వెంకటేష్, తాటిపెల్లి శివ కుమార్, రాజేశం(తుకారాం), తాళ్ళపెల్లి కనకయ్య పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కు 6వ వార్డులోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేత



**చొప్పదండి ,జనవరి 29 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ 6వ వార్డులో పలు సమస్యలపై నాయకులు కమిషనర్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. డ్రైనేజ్ , సిసి రోడ్లు, వీధి దీపాలు సరిగా లేకపోవడం వలన వార్డ్ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన వార్డ్ ప్రజలు దోమల బెడద తో అనారోగ్యాల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఇలాగే ఏన్నో సందర్భాలలో ఇంతకుముందు ఉన్న కమిషనర్ లకు కూడా వినతిపత్రాలు అందజేషామని, కానీ చర్యలు తీసుకోలేదని అన్నారు.కొద్ది సంవత్సరాల కింద అభివృద్ధి పథకాల పేరుతో శిలా పలకం కూడా నిర్మించారు కానీ అభివృద్ధికి నోచుకోక పోవడం వలన ఇప్పుడు ఆ శిలాపలకం కూడా శిథిలావస్థలో ఉందని, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి 6వ వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు పాలూరి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి అజయ్ బాబు , చిట్టిపాక విక్రమ్, పాలూరి లిఖిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెన్నికోట్ పోటీలకు ఎంపిక




**చొప్పదండి ,జనవరి 29 ( ప్రజాజ్యోతి):** జనవరి 29వ తేదీ నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు చెన్నైలో జరిగే నేషనల్ లెవెల్ టెన్నికోట్ జూనియర్ ఛాంపియన్షిప్ కు సైనిక్ స్కూల్ విద్యార్థి కే. బలరాం ఎంపికయ్యాడు. కాగా ఇదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థి ఆర్. అక్షయ్ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ లో రజిత పతకం, రింగ్ స్కేటింగ్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్నాడు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, ఎస్ వి పి శ్రీనివాస్, జెవిపి ప్రమోద్ రాజు, పిడి ఇనాక్ బాలసుందర్రావు, పిటి విక్రమ్ తదితరులు అభినందించారు.

## రైతు వేదికలో డీలర్లకు అవగాహన సమావేశం



**చొప్పదండి ,జనవరి 29 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఎరువులు, పురుగుల మందు డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. భారత సుస్థిర వ్యవసాయ సంస్థ (బి సి ఐ), వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో చొప్పదండి, జూలపల్లి మండల డీలర్లకు ఈ కార్యక్రమం నిర్వహించారు. నిషేధిత పురుగుమందుల పై అవగాహన, సమగ్ర భూ సంరక్షణ, సహజ జీవవసాల సంరక్షణ పై వివరించారు. అత్యంత విషపురుగు మందులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి మాట్లాడిన దాంట్లో తప్పేముంది

**చొప్పదండి, జనవరి 29 (ప్రజా జ్యోతి):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అవార్డ్ ల విషయంలో మాట్లాడిన మాటలు వాస్తవమేనని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. గద్దర్ విషయంలో సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలు నిజమేనని, నిజాలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కి మింగుడు పడటం లేదని అందుకే కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారన్నారు. గద్దర్ మాజీ నక్సలైట్ ,వేలాది మంది పేద బిడ్డలను అడవి బాట పట్టించి వారి తల్లులకు కడుపు కోత మిగిల్చిన వ్యక్తి అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అనేక మంది సిద్ధాంతం కోసం పనిచేస్తున్న బీజేపీ నాయకులను ఆనాడు గద్దర్ హత్య చేసి వారి కుటుంబాలకు తీరని క్షోభకు గురి చేసారని, అటువంటి వ్యక్తికి పద్మ అవార్డ్ ఎలా ఇస్తారో కాంగ్రెస్ పార్టీ చెప్పాలని, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నే గద్దర్ నక్సలైట్ గా మారాడని, ఆనాడు అనేక కేసులు పెట్టిన మీ ప్రభుత్వమే ఈనాడు అవార్డ్ ఇవ్వమ



నడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అవార్డు ల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను పక్కన పెట్టి, ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. బండి సంజయ్ మీద అవాకులు చెవాకులు మాట్లాడితే కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్, ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ తలుచుకుంటే ఏ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా రోడ్ల మీద తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్, మాజీ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, పట్టణ నాయకులు అనూష్, పవన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీ నియామకం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 29, (ప్రజాజ్యోతి):** భారతీయ మజ్దూర్ సంఘ్ బి.ఎం.ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు సిద్దిపేట లో నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.తదనంతరం నూతన కార్యవర్గాన్ని నియమించుకోవడం జరిగింది.ఈ రాష్ట్ర కమిటీని బి.ఎం.ఎస్ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రామ్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యవర్గంలో కరీంనగర్ చెందిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కర్ణకంటి సత్యం,కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మొగిలిపాలెం తిరుపతి,నియామకం అయ్యారు. ఈ సందర్భంగా కర్ణకంటి సత్యం మాట్లాడుతూ. నాకు ఈ అవకాశాన్నిచ్చిన బి ఎం ఎస్ సంఘ నాయకులకు




కృతజ్ఞతలు తెలుపుతున్నామని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని, బిఎంఎస్ పనిని పెంచుతూ,సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలియాచేసారు.

## టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తుల కొరకు రూ 47.15 లక్షలుమంజూరు

**- మంత్రి శ్రీధర్ బాబు చొరువతో నిధులు మంజూరు**

**- కృతజ్ఞతలు తెలియజేసిన తోట్ల. తిరుపతి యాదవ్**



**రామగిరి, జనవరి 29 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చోరువతో మంథని నియోజకవర్గంలోని వివిధ మండలా లలో టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మ త్తులు, అభివృద్ధి పనులు కోసం రూ 47.15 లక్షల నిధులు మంజూరు అయినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని మండలంలోని శ్రీపాద కాలనీకి రూ 2.5 లక్షలు, ముత్తారం మండలంలోని మచ్చుపేటకు (బగుల్ల గుట్ట)రూ 12 లక్షలు, కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటకు రూ 9.5 లక్షలు, రామగిరి మండలంలోని రాజాపూర్ కు రూ 5.40 లక్షలు, లద్నాపూర్ కు రూ 6.30 లక్షలు, గొల్లపల్లి కి రూ 1.70 లక్షలు, సుందిళ్లకు రూ 3.5 లక్షలు, రామయపల్లికి రూ 4.16 లక్ష నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమమే ధ్యే యంగా పనిచేస్తున్న శ్రీధర్ బాబుకు గారు నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న పనులను త్వరలోనే ప్రారంభించినట్లు వివరించారు

## బేటి పడావో బేటి బచావో దశావ ఉత్సవాల ర్యాలీని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాల, జనవరి29, (ప్రజాజ్యోతి):** బేటి పడావో బేటి బచావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం రోజున స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రాము ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ సంఘం అధికారి బోనగిరి నరేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఫ్రెండ్స్ సంఘ అధ్యక్షులు హరి అశోక్ వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 29, ప్రజా జ్యోతి:** మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కి కేంద్ర ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయిన సందర్బంగా ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,యండి జాఫర్,మిట్టపెల్లి రాజేందర్,ఎడ్ల రాజు,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని రెండు లక్షల మెజారిటీతో గెలిపించండి




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 29, ప్రజా జ్యోతి:** పట్టణంలో జరిగిన సమావేశంలో పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి డాక్టర్ వి నరేందర్ రెడ్డి ని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని దళిత సంక్షేమ సంఘం, దళిత విద్యార్థి సంఘం నాయకులు కనకం వంశీ తెలిపారు. మెట్పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థనే మెరుగుపరిచి ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి చెందినదని భవిష్యత్తులో కూడా నరేందర్ రెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు విశ్వవిద్యాలయంలో విద్యావ్యవస్థ మెరుగుపరచడానికి గెలిపిస్తే కృషి చేస్తాడని తెలిపారు. తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని పేద విద్యార్థులకు మధ్యతరగతి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్కారానికి విద్యను అందించడమే తన మొదటి ప్రాధాన్యమని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం గుర్తు చేస్తూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2 లక్షల మెజార్టీతో గెలిపించాలని తెలిపినారు . ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్,సీనియర్ నాయకులు మీసాల అంజయ్య విద్యార్థి నాయకులు మగ్గిడి సురేష్,మగ్గిడి శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆకారంలో వింత టమాట



**జగిత్యాల టౌన్, జనవరి 29, (ప్రజాజ్యోతి).:** జగిత్యాల పట్టణంలోని తులసి నగర్ కు చెందిన దేశవేణి నవీన్ తన ఇంటిలో గల కాలి స్థలంలో కూరగాయలు పండించుకోగ అవసర నిమిత్తమై కూరగాయలు కోయడానికి వెళ్ళగా అక్కడ టమాటా చెట్టులో గణపతి ఆకారంలో ఉన్న టమాటాను చూసి ఆశ్చర్యానికి గురయ్యానని మా ప్రతినిధికి తెలిపాడు. పుష్య మాసం మౌని అమావాస్య రోజున ఈ గణపతి ఆకారంలో గల టమాట మాకు లభించడం చాలా ఆనందదాయకంగా ఉంది అని ఆ గణపతి మా ఇంటికి వచ్చాడు అని చెప్పి సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

# జర్నలిస్టుల సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదు...

**- జర్నలిస్టుల నిరసనకు మద్దతు**

**- పలికిన బిఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు...**

**హుజురాబాద్, జనవరి 29, ప్రజా జ్యోతి :** హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై మరో ఉద్యమం తప్పదని వివిధ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాలు హెచ్చరించాయి. మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ హుజూరాబాద్ లోని ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబెడ్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అంబేద్కర్ కూడలిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాకారులు ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎంతో కష్టపడి సాధించుకున్న నివేషణ స్థలాలను




కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో పాటు మంత్రి పొన్న ప్రభాకర్ వెంటనే చొరవ చూపి వారికి పూర్తిస్థాయిలో ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని, వారితోపాటు కలిసి నిరసనలో పాల్గొంటామని అన్నారు. జర్నలిస్టుల సమస్యపై ప్రభుత్వం కాలయాపన చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల నిరసనకు బిఆర్ఎస్, బిజెపి వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఎం లతోపాటు ప్రజాసంఘాలు మద్దతు పలికాయి. అనంతరం కేసి క్యాంపు కు బైకు ర్యాలీ ద్వారా వెళ్లి ఆర్డిఓ ఏఓ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు,నిమ్మటూరి సాయి కృష్ణ ,టీయు డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సూద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్ , పిల్లల సతీష్ ,గుడూరు కొండల్ రెడ్డి,సురుకంటి తిరుపతిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక, బిఆర్ఎస్ నాయకుడు గందే శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు , ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, సందుపట్ల జనార్ధన్, పొడిశెట్టి వెంకటరాజం, మార్త రవీందర్ ,విష్ణు దాస్ గోపాలరావు, బత్తుల మనోజ్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. శనిగరపు బాబ్జి కళాబృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

# సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలి.

**ఇందిరమ్మఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల, రైతు భరోస్తా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలి.**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.**




**సత్తుపల్లి జనవరి 29 ప్రజా జ్యోతి.:** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న డిమాండ్ చేశారు.బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మండల కమిటీఆధ్వర్యంలో కోర్టు నుంచి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా జరిగింది. అనంతరం మండల తాసిల్దార్ కి వినతి పత్రి ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని, నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హు లకు సంక్షేమ పథకాలను ఉత్తింపజేయటం సరైంది కాదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధం లేని పైరవీకారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని, గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీను,అమర్లపూడి శరత్,మండల కార్యదర్శి తాటిరాజు,నాయకులు దుంప రాఘవులు, కందిమల్ల ప్రసాద్, సున్నం కృష్ణ, రాజారావు, ఆదం సాహెబ్, భాస్కరరావు, కృష్ణ, కిషోర్ అలివేలు,దేవి, దుర్గ తదితరుల పాల్గొన్నారు.

# మౌని అమావాస్య సందర్బంగా శ్రీ స్థంభాద్రి సేవా సమితి వితరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమములలో భాగంగా పుష్య బహుళ అమావాస్య (విశేషమైన మౌని అమావాస్య, చొల్లంగి అమావాస్య) సందర్భంగా స్థానిక పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల దాతృత్వముతో రూ.61,000/- విలువ గల గో దాణా ను మరియు 2అంగన్వాడీ స్కూల్స్ లో స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ ఫిల్టర్ లను వితరణ చేయడమైనది. స్థానిక గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల కీ, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాల కీ గో దాణా ను, మార్కెట్ పరిసర ప్రాంతంలో గల మాల మైసమ్మ అంగన్వాడీ స్కూల్ కు వేముల కృష్ణారావు సహకారముతో మరియు కీ. శే. పతంగె వెంకటేశ్వర్లు జ్ఞా. కుమార్తె శ్రీమతి శ్రీవేణి సహకారముతో శ్రీనివాస నగర్ లోని అంగన్వాడీ స్కూల్ - ఒకటి కీ దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు వితరణ చేయడమైనది. ఈ సేవా కార్యక్రమం లో తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, వంగవీటి నవీన్, గజ్జి సూర్యనారాయణ, సుంకర యెల్లారావు, మోతుకూరి భద్రయ్య, యిద్దెగాని నాగేశ్వరావు,వి . వి . సుబ్బారావు దాతలు దేవిశెట్టి బాబు, దేవరగట్ల శ్రీనివాసరావు, కటకం భాస్కర్, వేముల కృష్ణారావు, చల్లా రమేష్,ఇమ్మడిశెట్టి నారాయణ రావు,పెనుగొండ రామ్మోహనరావు తో పాటు గోశాల నిర్వాహకులు శ్రీ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, కేసా హనుమంతరావు పై సేవా కార్యక్రమం లలో పాల్గోన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన కురువెళ్ళ కృష్ణ



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** పేద విద్యార్థిని కూరపాటి సాయి లక్ష్మీ ప్రసన్న తండ్రి వెంకట జోగయ్య భారత్ యూనివర్సిటీ, చెన్నైలో బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న సాయి లక్ష్మీ ప్రసన్నకు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు, కురువెళ్ల చారిటబుల్ ఫౌండేషన్ పౌండర్ ,శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ట్రస్ట్ ట్రెజరర్, కురువెళ్ళ కృష్ణ బుధవారం 5116/- ఆర్థిక సహాయం అందించరు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మడత



**ఇల్లందు, జనవరి 29, ప్రజాజ్యోతి:** పట్టణంలో పలు కుటుం బాలను బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. మున్సిపల్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారదా భర్త తోట రమేష్, 4వ వార్డుకు చెందిన సంతోష్ లోద్, 17వ వార్డుకు చెందిన బాలసాని సుభాష్ గౌడ్ లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏక్తా టీమ్ సభ్యులు మునాఫ్, ముత్యాల శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, విక్కీ, గోపి, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు



**టేకులపల్లి,జనవరి29,ప్రజాజ్యోతి :** ప్రతిరోజు రాత్రి వేళలో ఇష్ట రాజ్యాంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుండగా .. ట్రాక్టర్ల మోతతో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అంతేగాక ముర్రేడు వాగు నుంచి యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తుండడంతో స్థానికుల అవసరాలకు ఇసుక లభించడం లేదు. దీంతో విసుగు చెందిన కిష్టారం, పాత లచ్చగూడెం గ్రామాల ప్రజలు మంగళవారం రాత్రి ఐదు ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో ఇసుక రవాణా దారులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం జరిగింది.పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను అటవీ అధికారులకు అప్పగించారు.

# మధిర ప్రాంతంలోని అధికారులకు, ప్రజలకు సిపిఎం పట్టణ కమిటీ విజ్ఞప్తి.



**మధిర ప్రజా జ్యోతి :** బుధవారం మధిర పట్టణంలో శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మధిర శివరాత్రి ఉత్సవాలు ఐదు రోజుల పాటు కనీవినీ ఎరుగని విధముగా జరుగుతాయి. ఈ ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులతో పాటు ఈ ప్రాంతంలో జరిగే వినోద కార్యక్రమాలను వీక్షించడానికి ప్రజల వస్తుంటారు. ఈ ఐదు రోజులపాటు మధిర పట్టణంలో ప్రజలు తో కళకళలాడుతూ శోభాయామానముగా విరజిల్లుతుంది. ఈ ఉత్సవాలు తెలంగాణ,ఆంధ్ర ప్రాంతాలలో మంచి పేరు ప్రతిష్టలను తెచ్చాయి. ఈ ఉత్సవాలు ఏర్పాటు చేయడంలో దేవాలయ నిర్వాహకులతో పాటు అధికారులు ప్రజల సౌకర్యార్థం వసతులను ఏర్పాటు చేసి దగ్గరుండి ఉత్సవాలను నిర్వహిస్తారు.

ఈ సంవత్సరం ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులకు సిపిఎం మధిర పట్టణ కమిటీ కొన్ని సూచనలు సలహాలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని భావించి మీ ముందుకు తీసుకురావడం జరుగుతుంది. ఉత్సవ నిర్వాహకులు అచ్చం దేవాలయ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా దేవాలయ పేరు ప్రతిష్టలు, ఉత్సవాల నిర్వహణను పరిగణలోకి తీసుకొని ఈనెల 30వ తేదీ జరుగు వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించాలని, మనవి. ఈ ఉత్సవాలలో పాల్గొనే ప్రజలు ఎక్కువగా పేద మధ్యతరగతి వారేనని వీరు రోజువారి కూలి పనులు చేసుకుని జీవించేవారని కావున వీరిని ఉత్సవాలలో ఎక్కువమంది పాల్గొనేటట్లుగా చేయాలని వినోదాన్ని ప్రజలందరికీ అందించే విధంగా ఉండాలంటే నిర్వాహకులు జాయింట్ వీల్, బ్రేక్ డాన్స్, తదితర వినోద కార్యక్రమాలలో విధించే టిక్కెట్ విలువను నామ మాత్రంగా ఉండేటట్లు అంటే పెద్దలకు 50 రూపాయలు, పిల్లలకి 25 రూపాయలు ఉండే విధంగా చూడాలన్నారు. ఇలా టిక్కెట్ విలువను తక్కువగా ఉంచడం వల్ల ఎక్కువ మందికి వినోదం అందించడంతో పాటు ఆదాయం కూడా ఎక్కువగా ఆర్జించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే దుకాణాలను నిర్దిష్టతను ఏర్పాటు చేసి వారి వద్ద నుండి నామినల్గా అద్దెను తీసుకోవాలన్నారు. వినోదాన్ని అందించే నిర్వాహకుల వద్ద నుండి మున్సిపల్ అధికారులు వినోద పన్నును మొక్కుమ్మడిగా కాకుండా నిర్దిష్టముగా ఐటమ్ వాజిగా పన్నులు వసూలు చేయాలన్నారు. ఎలక్ట్రిసిటీ వారు విద్యుత్ పరిమిషన్ ఇచ్చేటప్పుడు కూడా ఐటమ్వాజిగా పన్నులు వసూళ్లు చేయాలన్నారు. నిర్వాహకులు నియమ నిబంధనలను స్పష్టంగా వ్యాపారస్తులకు, వినోదాన్ని అందించే నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. శివాలయం ప్రాంగణంలో వ్యాపారాన్ని నిర్వహించే వారెవరైనా అద్దె చెల్లించకుండా వ్యాపారాల నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి. వ్యాపారాల నిర్వహించే హద్దులను స్పష్టంగాతెలియజేయాలి. పై సూచనలతో పాటు మరి కొన్ని జాగ్రత్తలను తీసుకుని నిర్వాహకులు ఐదు రోజులపాటు జరుగు కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కోరుకుంటుంది అని అన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి.






**కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సింగరేణి, కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్ ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ సెంటర్ నుంచి గాంధీ సెంటర్ అంబేద్కర్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రజలకు హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు బిక్కసాని భాస్కర్, వద్దే వెంకటేశ్వర్లు, పులకాని సత్తిరెడ్డి, వేములపల్లి వీరన్న, చల్లా రాజు, తాటి పాపారావు, గుమ్మడి సరోజిని, రావుల నాగేశ్వరరావు, కనకరాజు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు...కమిషనర్ .




**సత్తుపల్లి జనవరి29 ప్రజా జ్యోతి. :** రోడ్డుపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రవిబాబు అన్నారు. బుధవారం పరిశుభ్రత లో భాగంగా ఆయన పట్టణంలో తిరుగుతుండగా లలిత కుమార్ హాస్పిటల్ రోడ్ లో గల హైపర్ 2.0 వద్ద చెత్త కనిపించడంతో వెంటనే 2000 రూపాయల ఫైన్ రాసి రసీదు వారికి అందజేశాడు. ఈ సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని, షాపుల యజమానులు తడి,పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ ట్రాక్టర్లు తమ షాపుల ముందుకు వస్తున్నాయని వాటిలో వేయవలసిందిగా తెలియజేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఎవరైనా రోడ్డుపై చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే మట్టా.

**అభివృద్ధికి నిధులు కావాలని వినతి.**



**సత్తుపల్లి జనవరి29 ప్రజా జ్యోతి.:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ సచివాల యంలో ఆమెను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పంచాయతీ సమస్యలపై ఆమెకు విన్నవించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని వినతి అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారిస్తానని ఆమె తెలియజేశారు.

## శేషమ్మ మృతికి మట్టా నివాళి.



**సత్తుపల్లి జనవరి29 ప్రజా జ్యోతి. :** మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన గొల్లమూడి శేషమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,మహమ్మద్ కమల్ పాషా, గొల్లమూడి మధు, విజయ సారధి రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్

**చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.**



**టేకులపల్లి, జనవరి 29,ప్రజాజ్యోతి :** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా ఫిబ్రవరి 20న, 6 గ్యారంటీల అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇళ్లపై జరుగుతున్న అవకతవకలపై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లి మండలం బద్దుతండలో జిల్లా ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 420 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని వారు ఆరోపించారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డీ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. అధికారంలోకి రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలోకొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వారు సమస్యలు పరిష్కారం చేయలేదని వారు ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు అని వారు విమర్శించారు. నిజమైన నీరుపేదలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో ఉన్న వారికే అవకాశాలు వచ్చినయనీ తప్పితే నిజమైన అర్హులకు ఇండ్లు రాలేదని వారు ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంతవరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని వారన్నారు ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్ట్ నీరును మొదటి ప్రాధాన్యత కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని మిగులు జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని వారు తెలిపారు. మహాలక్ష్మి పథకం, కౌలు రైతుల పథకం,గృహ జ్యోతి పథకం,విద్య భరోసా కార్డు,పెన్షన్,ఉద్యోగ అవకాశాలు,ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్,ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,జె సీతారామయ్య,సారంగపాణి,ఎండి రాసుద్దీన్,డి ప్రసాదు,కల్తి వెంకటేశ్వర్లు,అర్జు,పొడుగు నరసింహారావు,ఆరెం నరేష్, పర్శిక రవి,మోకాళ్ళ రమేష్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, ముసలి సతీష్,ఆదిలక్ష్మి, వంకుడోత్, సరోజ, వెంకటమ్మ,కల్తి రాములమ్మ, రాపర్తి లక్ష్మి, సూర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహ రావు,జక్కుల రాంబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నరు.



## 15 నిమిషాల పాత్రకు రూ.4 కోట్లు

అతడి తండ్రి ఒకప్పుడు స్టార్ హీరో. అలాగే తన అన్నయ్య సైతం స్టార్ స్టేటస్ ఉన్న హీరో. కానీ తన ఫ్యామిలీలో తోబుట్టువులకు వచ్చిన క్రేజ్ మాత్రం అతడికి రాలేదు. హీరోగా పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఆ తర్వాత ఫేడవుట్ అయిపోయాడు. ఫలితంగా ఇండస్ట్రీలో అతడికి ఆఫర్స్ తగ్గిపోయాయి. ఒకప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా గడిపిన ఆ హీరో.. ఆ తర్వాత మాత్రం సినిమా అవకాశాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగాడు. కానీ 55 ఏళ్ల వయసులో అతడి కెరీర్ మలుపు తిప్పింది ఒక సినిమా. అందులో కనిపించింది కేవలం 15 నిమిషాలు అయినప్పటికీ స్టార్ హీరో రేంజ్ పాలోయింగ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం తెలుగులో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నాడు. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. ? బాలీవుడ్ స్టార్ హీరో బాబీ డియోల్. 27 జనవరి 1969న ముంబైలో జన్మించాడు. బాలీవుడ్ సీనియర్ హీరో ధర్మేంద్ర చిన్న కొడుకు. 1977లో తన తండ్రి చిత్రం 'ధరమ్ వీర్'తో బాలనటుడిగా సినీ రంగ ప్రవేశం చేశారు. అతను 1995లో 'బర్సాత్' చిత్రంతో ప్రధాన నటుడిగా అరంగేట్రం చేసాడు. ఈ చిత్రానికి ఫిల్మ్‌ఫేర్ 'బెస్ట్ డెబ్యూ' అవార్డును అందుకున్నాడు. ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించాడు. కానీ ఆ తర్వాత అతడికి ఆఫర్స్ తగ్గిపోయాయి. దీంతో కొన్నాళ్లపాటు వెండితెరపై కనిపించలేదు. కానీ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన యానిమల్ సినిమా అతడి కెరీర్ మలుపు తిప్పింది. ఈ సినిమాలో కేవలం 15 నిమిషాల అతని పాత్ర ఐకానిక్‌గా మారింది. సినిమాలో నటుడికి 15 నిమిషాల స్క్రీన్ స్పేస్ వచ్చింది. ఇందుకోసం నటుడు రూ.4 కోట్లు వసూలు చేశాడు. యానిమల్ సినిమా తర్వాత బాబీకి ఆఫర్స్ క్యూ కట్టాయి. అలాగే అటు వెబ్ సిరీస్ సైతం చేస్తున్నారు.

# స్టన్నింగ్ పాయల్..

అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఎక్స్ 100 సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది పాయల్. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో పాయల్ తన నటనతో పాటు అందంతో కవ్వించింది. ఈ సినిమాలో రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. తొలి సినిమాలోనే ఈ అమ్మడు ఆ రేంజ్ లో అందాలు ఆరబోయడం, రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోవడంతో కుర్రకారు ఫిదా అయ్యారు. 5 డిసెంబర్ 1992న దేశ రాజధాని ఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించింది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ యాక్టింగ్?లో డిప్లొమా చేసింది. అలాగే ప్రముఖ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందింది ఈ భామ. తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న ఈ బ్యూటీకి చిన్నతనం నుంచే నటన పై ఆశక్తితో గ్రాడ్యుయేషన్ తర్వాత చిత్రసీమలో అడుగుపెట్టింది. ముందుగా బుల్లితెరపై తన కెరీర్ మొదలుపెట్టింది ఈ వయ్యారి భామ. 2010లో సప్నోన్ సే భరే నైనా అనే ఓ హిందీ సీరియల్ లో సోనాక్షిగా టెలివిజన్ లో తన కెరీర్‌ని ప్రారంభించింది. ఆఖర్ బహు భీ తో బేటీ హీ హై సీరియల్ లో సియా అనే ప్రధాన పాత్రను పోషించింది. గుస్తాఖ్ దిల్, మహాకుంభ్: ఏక్ రహస్యా, ఏక్ కహానీ సీరియల్స్ లో నటించింది. 2017లో చన్నా మేరేయా అనే ఓ పంజాబి చిత్రంలో కథానాయకిగా ప్రధాన పాత్రలో సీని అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. 2018లో వీరే కి వెడ్డింగ్ అనే ఓ హిందీ సినిమాలో హీరోయిన్ గా బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ భామ. తర్వాత 2018లో ఆర్ఎక్స్100 అనే చిత్రంలో యంగ్ హీరో కార్తికేయకి జోడిగా తెలుగు చిత్రం పరిశ్రమలో అడుగుపెట్టింది ఈ బ్యూటీ. తర్వాత వెంకటేష్ సరసన వెంకీ మామ సినిమాలో కథానాయకిగా నటించింది. 2023లో వచ్చిన మంగళవారం అనే చిత్రంతో ఆకట్టుకుంది. ప్రస్తుతం వెంకటలచ్చిమి అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటిస్తుంది.



## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి తిలక్ వర్మ..

# తొలిసారిగా టాప్-5కి వరుణ్ చక్రవర్తి

ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఐదు వికెట్ల పడగొట్టిన భారత జట్టు లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాకింగ్స్‌లో టాప్-5కి చేరుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి తొలిసారిగా ఐదో ప్లేస్‌కి చేరుకున్నాడు. అదే సమయంలో భారత స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ని అధిగమించాడు. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు.

**ఆ ఘనత సాధించిన మూడో భారత బౌలర్..**

ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో రెండోసారి ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. దాంతో టీ20ల్లో భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువసార్లు ఐదు లేదంటే అంతకన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు భువనేశ్వర్ కుమార్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. 2018లో దక్షిణాఫ్రికా, 2022లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన టీ20ల్లో భువనేశ్వర్ ఐదు వికెట్లు తీశాడు. 2018లో ఇంగ్లాండ్, 2023లో దక్షిణాఫ్రికాపై కుల్దీప్ యాదవ్ వికెట్లు పడగొట్టాడు. వరుణ్ గతేడాది దక్షిణాఫ్రికాలో 17 పరుగులు ఇచ్చి ఐదు వికెట్ల కూల్చాడు.

**అగ్రస్థానానికి ఆదిల్ రషీద్**

ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ భారత్‌తో జరుగుతున్న సిరీస్‌లో బంతితో రాణించాడు. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నాడు. రషీద్ 2023లోనూ అగ్రస్థానానికి చేరుకోగా.. తాజాగా వెస్టిండిస్ బౌలర్ అకిల్ హుస్సేన్‌ని అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.





718 రేటింగ్ పాయింట్ల రషీద్ ఖాతాలో ఉన్నాయి. అకిల్ హుస్సేన్ రెండో స్థానంలో ఉండగా.. శ్రీలంక ఆటగాడు వనిందు హసరంగ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు ఇంగ్లాండ్‌తో ఆడిన మూడు మ్యాచుల్లో 108 పరుగులు చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉన్నది. దాంతో కెరియర్‌లో తొలిసారిగా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. 832 పాయింట్లతో బ్యాటర్స్ ర్యాంకింగ్‌లో రెండో స్థానానికి చేరాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ 855 పాయింట్లతో నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు.

**ఆల్ రౌండర్లలో పాండ్యా హవా..**

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా జోరు కొనసాగుతున్నది. ప్రస్తుతం పాండ్యా నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. 255 పాయింట్లతో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఇప్పటి వరకు 50 పరుగులు చేయడంతో పాటు ఐదు వికెట్లు తీశాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ టాప్-12లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు 17 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు.

## రైల్వేస్‌తో రంజీ మ్యాచ్‌కు వేగంగా సన్నద్ధమవుతున్న విరాట్ కోహ్లీ



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దాదాపు 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ రంజీ మ్యాచ్ ఆడబోతున్నాడు. ఈ నెల 30న ఢిల్లీ రైల్వేస్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రంజీ మ్యాచ్‌లో.. కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ నేపథ్యంలో రైల్వేస్‌తో రంజీ మ్యాచ్ కోసం వేగంగా సన్నద్ధమవుతున్నాడు. మంగళవారమే అరుణ్ జైట్లీ స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. బుధవారం కూడా ఉదయాన్నే స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉత్సాహంగా కనిపించాడు. కోహ్లీ తీరు చూస్తుంటే చాన్నాళ్ల తర్వాత ఆడబోతున్న రంజీ మ్యాచ్ కోసం ఉవ్విళ్లూరుతున్నట్లు కనబడుతోంది. కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం కావడంతో ఢిల్లీ టీమ్ మేనేజ్‌మెంట్ అతనికి కెప్టెన్సీ ఆఫర్ చేసింది. కానీ కోహ్లీ ఆ ఆఫర్‌ను తిరస్కరించాడు. యువ కెప్టెన్ ఆయుష్ బదోనీ కెప్టెన్సీలో ఆడేందుకే మొగ్గు చూపాడు. కాగా రంజీ ట్రోఫీ గ్రూప్-1లో ఢిల్లీ.. ఒక గెలుపు, రెండు ఓటములు, మూడు డ్రాలతో ఆరో స్థానంలో ఉన్నది. సౌరాష్ట్రతో జరిగిన గత మ్యాచ్‌లో ఢిల్లీ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇండియన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరపున 12 వికెట్లు తీసి ఢిల్లీని దెబ్బకొట్టాడు. జడేజా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాగా 36 ఏళ్ల విరాట్ కోహ్లీ 2012 ఉత్తరప్రదేశ్‌లో తన ఆఖరి రంజీ మ్యాచ్ ఆడాడు. ఇప్పుడు మళ్లీ ఆడబోతున్నాడు.

స్పోర్ట్స్

## టెస్టుల్లో స్టీవ్ స్మిత్ 10,000 పరుగులు..

# 15వ బ్యాటర్‌గా రికార్డు




గాలే: అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో పది వేల పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఘనతను అందుకున్న 15వ బ్యాటర్ అయ్యాడు. దీంతో ఎలైట్ క్రికెటర్ల జాబితాలో చేరాడతను. ఇండియాతో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్ సమయంలో.. స్మిత్ పది వేల పరుగుల మైలురాయికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. అయితే ఇవాళ శ్రీలంకతో ప్రారంభమైన టెస్టులో ఆ మైలురాయి దాటేశాడు. టెస్టుల్లో పది వేల రన్స్ చేసిన బ్యాటర్లలో 15వ ప్లేయర్‌గా నిలిచాడతను. ఆస్ట్రేలియా తరపున నాలుగవ బ్యాటర్ అయ్యాడు. గతంలో పది వేల రన్స్ చేసిన ఆసీస్ బ్యాటర్లలో రికీ పాంటింగ్(13,378), అలన్ బోర్డర్(11,174), స్టీవ్ వా(10,927) ఉన్నారు. టెస్టుల్లో లీడింగ్ రన్ స్కోరర్‌గా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. అతను 15,921 రన్స్ చేశాడు. లంకతో జరుగుతున్న గాలే టెస్టులో.. తాజా సమాచారం ప్రకారం .. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 60 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 261 రన్స్ చేసింది. ఖవాజా 119, స్టీవ్ స్మిత్ 64 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967